శ్రీ

యాదవాద్రిశోపాఖ్యానము.

(౦)

ఇది

శ్రీ కామిసెట్టి వీరమదొరగారిచే

రచియింపఁబడి

సరస చతుర్విధ కవితాసామ్రాజ్య ధురంధరుబును

హిందూస్థానాంధ్రభాషా కవివరులును

అగు బ్రహ్మశ్రీ

నాదెళ్ల పురుషోత్తమశాస్త్రులుగారిచే

బరిష్కరింపఁబడి

ఆర్యానందముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

మచిలీపట్టణము

1916

దీనివెల ఆఱుఅణాలు.

మంగళాశీస్సు.

సీ. శ్రీమహితంబయి చెల్వొందు వల్లూరు
దక్షిణాంతర్భాగ రక్షకుండు
వరబొమ్మదేవర వంశపాథోరాశి
పరిపూర్ణచంద్రుండు భాగ్యకారి
నరపతిసుత సత్యనారాయణవరప్ర
సాదనాయఁడు ప్రభుసత్తముండు
నళవసంతర్తువునందు వేంకటలక్ష్మి
నరసాంబఁ జేపట్టెఁ బరిణయమున

తే. అట్టియుత్సవమందు బయల్వెడలెను
బీబినాంచారు శ్రీహరిఁ బెండ్లియాడి
నట్టిసచ్చరితంబిది యామహాత్ము
లింపుసంపదలిత్తురీ దంపతులకు.

శా. శ్రీవల్లూరుపురంబు నందలరు నా శ్రీవేణుగోపాలుఁడ
న్దేవగ్రామణినూత్న దంపతులకు న్దీర్ఘాయురారోగ్యము
ల్శ్రీవిన్రంజిలునిత్య హర్షమును బ్రాలేయాద్రిధైర్యంబుతో
భావిస్తారులఁ బుత్త్రరత్నముల నొప్పంగల్గఁ జేయున్సదా.

ఉ. శ్రీయుతుఁడౌచు భూరమణశేఖరుఁడౌచు నిజాప్తసౌఖ్యసం
ధాయకుఁడౌచు సాధుజనదైన్యనివారకుఁడౌచు సర్వదా,
న్యాయమెఱింగివర్తిలు మహామహిమాఢ్యుఁడు నౌచు సత్యనా
రాయణదివ్యనాముఁడు విరాజిలుఁగాత బుధప్రశస్తుఁడై.

పీఠిక.

గోదావరి మండలంబునఁగల యేనామ్‌నగరపు వాస్తవ్యులును అచటి ఫ్రెంచ్ గవర్నమెంటువారియందున్ను ద్విభాషియుద్యోగ మొనరించియుండినవారును ఇపుడు వయోవృద్ధులయియున్నవారును నగు శ్రీ కామిసెట్టి పేరమనాయఁడుగారు అనేకసంస్కృతాంధ్ర గ్రంథములను బహుళశ్రద్ధతోఁ బలుమాఱు చదివి సారము గ్రోలినందునఁ గలిగియున్న పాండిత్యమును భక్తిసామర్థ్యమునఁ గలిగిన కవిత్వధారను అండఁ జేసికొని తమకతిప్రీతికరమగు నీ పావనచరిత్రమును ప్రబంధముగ రచియించి యోపికయుంబర శ్రేయసహానమునుగల లాక్షణికులచేఁ బరిష్కరింపఁ జేయుదమని కోనుచుండిరి. తత్తృతీయపుత్త్రులగు శ్రీ వేణుగోపాలరావునాయఁడుగారు మ-రా-రా-శ్రీ శ్రీ రాజాబొమ్మదేవర సత్యనారాయణ వరప్రసాదనాయఁడు బహదూర్ జమీన్దార్ గారు బాల్యముననున్నప్పుడు వారికి గార్డియనుగా నుంచుచు బందరునందుండిరి. నేనపుడు హిందూ బ్రాంచ్ స్కూలు హెడ్మాస్టరుగా నుంటిని. సదరు మైనర్ రాజాగారు కొద్దికాలము నాయొద్దఁ జదివికొన్న సందర్భమున వారి వెంబాయని గార్డియనుగారితో నాకుఁ బరిచయమేర్పడెను. నేనాంధ్రహిందూస్థానభాషలందుఁ గవిత్వము చెప్పుదునను మొదలగు నా విశేషములే వేవియో యీకుమారుఁడుగారా తండ్రిగారికి వ్రాసిరి. వారీ గ్రంథము నొక జాబుసహా నాకిమ్మని యంపిరి. కాని నేనపుడు గురుభక్తిప్రభావమను ప్రబంధమును రచియించుచుండిన కాలమగుటనది యట్లెయుంచితి. పిదప నొకప్పుడేను ఏనామునకుఁ బోఁగలిగి యీ గ్రంథకర్తగారిని దర్శించితిని. వీరియశస్సును వింటిని. అభినవాజాతశత్రువను బిరుదమందఁదగినవారు. వీరు మహర్షిసములని నా మనసునకు లక్ష్యముకుదిరెను. ఈ గ్రంథమును వు పఱచుటయందు వారికిఁగల కుతూహలమును దెలిపిరి. ఆమోదించితి. అటుపై నేదీని నందయ్యారుచేసి వారికిఁ బంపితిని. కథాసందర్భమట్టిది కావుననక్కడక్కడ సమయోచితముగఁ జేర్పఁబడిన హిందుస్థానీకల్పనలకును దక్కిన యొప్పిదములకును దమకొదవిన యానందమును దెలియఁబఱచిరి నాకువీలయినపుడచ్చుకూడ నన్నే వేయింపుమనియుండిరి. తీరికయమరక కేవలము నేను రచించినవె యచ్చుపడకయట్లెయుండినందున నిదియునట్లెయుండవలసివచ్చెను. ఇపుడు నా గ్రంథములను ముద్రింపించుచున్నందున నిదియుం బ్రకటించుచున్నాఁడ. ఈ గ్రంథకర్తగారిం గూర్చి యొకానొక యాంధ్రపత్రిక సంవత్సరాదిసంచికయందు వీరిఫోటోను జూపుచుఁ గొంతవిషయము సంక్షిప్తముగ వ్రాయఁబడియున్నది చాలమంది చూచియెయుందురు. వీరు మంచియాస్తికులు. తత్సనాతనమతమును నుసరించి యనేకస్మృతివచనముల దాహరించుచుం బెక్కు లుపన్యాసములు వ్రాసియుంచియున్నారు. అవన్నియుం బ్రకటింపఁబడునేని లోకమునకెంతమేలయి నం గాఁదగియుండెడి ననియనుట కవికాంచినవారించుకయు వెనుదీయరు.

నా. పు.

శుద్ధపత్రిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.	పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	24	ఆని	అని.	22	2	పద	పథ
4	10	కాకుం	రాకుం	,,	20	సోక్తి	సోక్తి
,,	27	భూాష	భాష	23	2	వతివ	చతివ
5	16	య్హకు	గ్హాకు	,,	24	జనక	జవక
,,	29	జెకూారె	జేకూారె	24	4	వేట్క	వేడ్క
6	5	పృదలా	పృథలా	25	25	లోలు	లోల
,,	8	వృధ్ల్వి	పృథ్ల్వి	,,	26	సాద్వి	సాధ్వి
,,	26	చుసం	చునుసం	26	9	జూాడ	జాడ
7	19	భక్షిం	భిక్షిం	27	1	గోవ	గోప
8	28	నిల్పు	నిల్చు	28	7	బ్రధ	బ్రథ
,,	29	యొక్కింతె	యొక్కింత	29	3	గస్త్	రమ్త్
9	16	దెవ	దైవ	31	8	లాామ్మ్ర	బొామ్మ్ర
,,	17	కెత్తె	కేత్తె	,,	11	భార	బార
,,	25	వావ	నావ	,,	18	,,	,,
11	2	నమ్మ్ర	సమ్మ్ర	,,	23	,,	,,
,,	4	తుమా	తమా	33	20	నింక	యింక
14	11	రస్	రసి	34	10	ధిలీ	థిలీ
16	17	దెల్పం	తెల్పం	36	4	గ్రుంకెఁ	క్రుంకెఁ
,,	22	కార్శ్మ్యి	కార్శ్యి	38	8	భత్రో	భద్రో
17	28	భార	బార	,,	13	విదా	విధా
18	18	కర్కె	కర్నె	39	1	ఢంకా	డంకా
,,	27	వినాహ	వివాహ	,,	3	స్థానీ	స్థానపు
19	2	గార్య	కార్య	,,	11	యేదో	యేవో
20	16	ప్రార్ధ	ప్రార్థ	40	10	లానఁ	లాన
,,	17	సత్పఛ	సత్పథ	,,	22	కాంతు	కాంత

శ్రీ

యాదవాద్రిశోభాఖ్యానము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీరంజిల్లెడు వక్షమొప్పునతని న్శ్రీయాదవాద్రీశుని
న్నీరేజోద్భవముఖ్యదేవవినుతు న్నిత్యం గృపాంభోధిసో
దారుం దారుణపాపకాననశిఖి న్బ్రామోదరుం గొల్చెద
న్నారుల్ శ్రీకొనపాటి కబ్బమిదియై యక్షోణిం బ్రకాశింపఁగన్. 1

శా. భూమీశావళిపాలనంబున జనుల్ పొందంగా నుండిన
శ్రీమానాథుఁడు శౌరియంత ధరణిశ్రేయంబుఁ గల్గింపఁగా
నేమేమో బహురూపభేదములతో నేర్పాటు పొందంగ నె
ట్లామోదించును గాదె యమ్మహితు నేన శ్రాంతముం గొల్చెదన్. 2

శా. ఆవేదాద్రి నమ్మనుయాదవాన్వయమునం దావిర్భవించెన్ల స
చ్ఛ్రీవత్సాంకితుఁ డార్తరక్షకుఁడు తా శ్రీవేణుగోపాలుఁడై
తా వేడ్కల పురంబులందలరుట స్థైర్యాత్ముఁడై యొప్పుటం
గావంజూచుత మమ్ము భక్తజనులం గల్యాణముల్ గూర్చుచున్. 3

మ. హరిరాణీశశిసోదరీ మహితయోయం భోజపుష్పాలయా
నిరతానందశుభప్రదాయిని యవానిత్యప్రభావాన్వితా
సిరిసంపత్తుసుబుద్ధి కల్గిప్రభతో క్షేమంబుగా నొప్పఁగా
సరసోదారతనిండఁ బ్రేమనుమము న్సాకంగ నీకాఁ జుమీ. 4

వ. అని విన్నవించి తజ్జగజ్జననీ జనకులకు హృదయరంజకంబుగ వినుపందలంచిన బీబీ
నాంచారాంబాకథాక్రమం బెట్లనిన. 5

క. మేదినిమును మ్లేచ్ఛాభవృత్తి, మాదిసములయందు దేవ తాలయములలో
వాదింపవినక తురకలు, వేదూరిరి గాదె జనులు వెఱఁగుపడంగన్. 6

గీ. విగ్రహారాధనకు వారు విముఖులగుట, మ్లేచ్ఛులందఱుగూడియు మేటివనఁగఁ
గలుగు దేవాలయంబులఁ గదలఁగొట్టి, విగ్రహంబులఁ గైకొను వేడ్కొదవ. 7

క. ఉత్సవవిగ్రహములఁ గొని, యుత్సాహము మీఱఁ జేర్చి రొకకొట్టునకుం
దత్సర్వవిఘాతదళీ, భత్సగసాస్పదుఁడు వారి పాదుషతనరన్. 8

క. ఎచ్చటికమాన్యజనులను, గుచ్ఛితములనోవఁజేసి కులవైరమున
న్విచ్ఛలవిడిసలయించిరి, పచ్చనిధ్వజమొప్పఢిల్లిప్రభువులటఁగుచున్. 9

క. అటుపిమ్మటవారలెయొ, గ్గటుసల్పక దేశధర్మ మరసెడువారై
ఘటియించిరిజాగీర్లం, బటుతరమాన్యములుఁదగిన ప్రముఖులకీడన్. 10

వ. పరమపావనస్థలంబగు నీ భరతఖండంబున నిట్టి యన్యరాజాధికారంబు ప్రాప్తిం
పను హిందువులు వారివారికి దయాపాత్రులైనసె శోధింపను గారణంబరయ. 11

క. ఒకదేశంబునఁ గ్రీస్తునిఁ, గొకతతిఁబైగంబరార్యు లుదయించినని
య్యకలంకరాజ్యపదవియు, వికటములేకొదవనయ్యె వీరిలువురకున్. 12

క. అకలంకకర్మభూమిని, సుకరముగాబుధులుదెల్పు శ్రుతిధర్మంబు
ల్వికటములయి పరశాస్త్రము, లకటాహిందువులకిప్పుడలనడవలసెన్. 13

వ. ఇట్లొక్కింత కాలంబుగడవ. 14

గీ. శంకరాచార్యయతిరాజ చాయమతులు, మధ్వగురురాయముఖ్యులు మహిని వెలసి
త్రిమతములఁగూర్చిత్రస్థిత సమితిఁజేర్చి, మరల దేవాలయంబులఁ బరగఁజేయ. 15

వ. అవసరంబుగలిగి విగ్రహాన్వేషణంబొనరింపవలసె నట్టియెడ శ్రీమద్రామానుజాచా
ర్య గురువరుండు. 16

గీ. విగ్రహంబులు లేవని విన్నయపుడె, యున్నతావదిఢిల్లీయటన్న దివిని
దాసరులదండుతోడఁ గ్రిదండివెడలె, ఫౌజులెక్కింపఁదరముగా దోజవినుఁడు. 17

గీ. పులికిఁబూటవమిరియాలెపుట్టెడంట, యొందఱుందుగామీరలే యెంచికొనుఁడు.
ఇట్టిదాసేనఢిల్లీనిముట్టడింప, నతులవిస్మయమందిరప్డచటివారు. 18

క. ఢిల్లీమైదానంబున, ఖిల్లాకునొమ్రిలఁజాల ఖేలనలీలం
దల్లక్షణంబులొప్పఁగ, గల్లోలప్రాదయుఁబుట్టఁ గళవళపడుచున్. 19

గీ. శత్రుబలములముట్టడి శబ్దమెసఁగె, వార్త తెలియక బేహుష్యార్వర్తనమున
మంత్రులారయలేదొకో మస్తికల్గి, మిత్రభేదముగానె నేమించినారొ. 20

వ. అనియిట్లు పాదుషా దద్దరిల్లి ప్రధానిశేఖరులం బ్రశ్నింప. 21

గీ. మందుగుండులేని మహానీయుఁడొక్కఁడు, దాసవర్గ దళముఁ దానువచ్చె
నందుదురముచిహ్న మరయరాకుండుట, శంకలేక యున్న చందమనిరి. 22

వ. అందులకు రాజిట్లనియె. 23

గీ. లక్షలకొలందిజనులొప్పులక్షణంబు, కక్షగాకున్నఁగలదేదొ కర్కపాయ
దానిదెలియఁగవలయును దాల్మిలోడ, దాసరులటంచునిరసన తగదుమనకు. 24

గీ. మంత్రులును బండితులు విని మంచిదనుచు, యతివరుని గాంచి యతనికి నతులొనర్చి
యుష్మదాగమనార్థ మిట్లో మహాత్మ, అస్మదధికారి తెలియంగ నడుగఁబంపె. 25

వ. అని విన్నవించిన. 26

గీ. పాదుషాగారి దర్శన ప్రాప్తి మాకుఁ, గలుగ మా రాక హేతువు తెలుపఁబడున
టంచు ననవిని యామోద మంచు జనియుఁ, దెల్పి రామాట రాజుతోఁ దెల్లముగను.

గీ. రాజు సెలవిచ్చెనా యతిరాజవరుని, తేఁపుకనుఁగొందు ముచిత పురీతిగాను
మత్సభాస్థలిఁ జేర్పుచు మాత్యయనుచుఁ, దెలుపఁగాఁబడె వది యోగితిలకునకును.

గీ. అందులకు మోదమందుచు నానసరణిఁ, బ్రభునిదర్బారునకు యోగిపతియు వేగ
ఛత్రచామరముఖరాజ సంపదలను, మంత్రివర్యుఁడె దుర్గొసెమానితిలకు. 29

కం. తాజీమొసఁగుచు గురుజీ, మాజూఎహ్లెఖ్ త్వరాప్ బైఠియెయనుచు
వ్రాజాదాబనునంత నె, హాజీ కాజీవజీరులట్టులొనరుపన్. 30

గీ. శుభము శుభమంచు దీవెనసూక్తి పలుక, దివ్యరూపులు దినకరతేజులరయ
శమదమాన్వితులసములు సాధులనుచు, సభికులెల్లెడఁ బొగడిరి సన్మునీంద్రు. 31

కం. యతిరాజ ధరామరది, వ్యతపోధనమహిత యుష్మదాగమనమునం
గృతకృత్యుఁడనై తిని నే, నతిపావనమయ్యె నస్మదన్వయమెల్లన్. 32

వ. అనియర్ఘ్యమిచ్చినట్లు పాదుషాప్రస్తుతింపయతి రాజవర్యుండిట్లనియె. 33

గీ. రాజరాజవు మహనీయ రమ్యసుగుణ, నిధివటంచును విన్నంత నేఁడు కంటి
నాదు రాకయు నష్టంబుగాదు మీకు, నిష్ప్రయోజనమగు కోర్కె నేఁదలఁచుట. 34

గీ. విగ్రహమ్ములు తెచ్చిరి వెనుకవారు, అవ్వి మాకిమ్ము కోరెదమంతె సుమ్ము
అదియె పదివేలు లక్షలునని కొనెదము, సంతసించెద మో రాజసద్గుణాఢ్య. 35

ఉ. సీతను నాతిగాఁదలచి చేకొను రావణు చేష్టమాదిరి
న్నాతిగ లోహమట్టుఁగని రాజితవిగ్రహరాజిఁ దెచ్చుట
న్నీతిని దేశధర్మమును నీటఁగలంచిరి పూర్వపాలకుల్
కోతులమూకలప్డు చని కోటజయింపవె కోర్కెఁదీర్చికోన్. 36

గీ. అనుచుసాటిపాటు గను దెల్పు కథవిన్న, హర్షసూచనల నెయనియె నృపతి
దైవమహిమఁ దెలుపఁ దమిమ్మురుపిలువంగ, నవ్విరాఁగ మేమిటడ్డమనుచు. 37

క. దైవములని హిందువులన, దైవములెట్లొనటంచుఁ దామతురష్కు
ల్వేవే పెకలించిరికద, దైవమహత్త్వీవు సూపఁదగుదు మహాత్మా. 38

చ. నిగమములందు నర్థమగు నిర్గుణతత్త్వమె యెంచు నెందఱో
జగతిని బల్కుచుండఁగ నిజం బది కాదు పరేశుఁ డెన్నఁగా
సగుణుఁడె యంచుఁ జాటు మను సాహసవాక్యములు వెల్లడించుమీ
తగ వది మాకుఁ జూపుటకు దారియుఁ గాదె దయానిధీ గురూ. 39

మ. మునుమా పెద్దలు చెప్పుచున్నవని రే మూర్ధాత్మలీహించువృ
ల్పుని లేకిట్టి విచిత్రబొమ్మలనకే భక్తిన్సమర్పింతురో
విన వింతౌనని వారె మూర్ఖులని భావింపంగ నౌఁగాదె యో
యనఘా నా మనవిన్వినంగఁదగదే యాస్థం(బ్ర)యత్నింపవే. 40

క. కాకున్న వీరలడుగఁగ, మీకిచ్చితిమన్న గొప్పమీ కామా కా
కాకుండు నెవిగ్రహములు, మీ కేకలు విన్న నవ్వి మీ వేర్మైనన్. 41

గీ. గౌరవంబు మీది కలకాలముండును, భక్తి యెల్ల రకును బ్రబలి యొప్పు
న్మేము చుప్పలింక మీఁద మొదలుసేర్గున. విగ్రహములఁ జిలుచు వెఱ్ఱి వెకనుము. 42

గీ. అనుచు రాజనయోగి మేలనుచు లేచె, నమ్రుఁడై వినయోక్తులనతఁ డుఁగూర్చ
దీవెనలొసంగి వీడ్కొని దృఢమనమునఁ, జింత సేయుచు విడిదికిఁ జేరెనంత. 43

వ. ఇట్లు యతివరేణ్యుండరుగం బాదుషా నిజమతాభిమానులగు బంధుమిత్రుల నేక తంబునంగూడి తదభిమతం బెఱుంగందలంచి విగ్రహంబులు నిచ్చుటకు సమ్మతింతు రేయనుడు నిజమత పక్షపాతరక్తి యుంబరమతని రసనాసక్తియుం బెనం గొన నొక్కమ్మడి నైక గ్రీవంబుగ నీవొల్ల మన్నంతవారల కాతండిట్లనియె. 44

ఉ. వీరలు గారు దాసరులు వీరలటంచుఁ దలంతు రేమొకో
వారలె చాలరే తృణమె వజ్రము కాదొకో దైవమెన్నిన
న్వారిధిఁ గట్టి లంకఁ గలవారలఁ గూల్చను గోతిమూకలం
చీరలు విన్న బెన్నుఁడె దివియాశుని మాయకులొంగకుండెడిన్. 45

క. మనమునికొనునల్లానే, ఘనముగ నాహుణులంద్రు గాడని హిందూ
జనులంద్రు దేవుఁడనుచును, వినవినఁగా భాష వేఱు విధమొక టెకదా. 46

క. వీరలలో నెవరైనను, వేఱగు భాషలను దెలియు వెఱ వెఱఁగినచో
వీరిది వారికి వారిది, వీరికి నిం దెలియనట్టి వెఱ్ఱులనెద రే! 47

గీ. సర్వభూమలెఱిఁగి సర్వజ్ఞుఁడననగు, సృష్టికర్తమనుజసృష్టిచేసె
కోటులొప్పఁ దెగల కూటంబులొప్పంగ, నొకటి శ్రేష్ఠమనుటయుచితమగునె? 48

గీ. రాజునాదాయ లాభంబు రాజ్యమునకు, భంగమొదవెడు నాజికిఁ బనికివచ్చు
నిష్ఫలంబుగ జనులను నేప నేల, బొమ్మలుంచినఁ గల్గునో భూరిధనము!. 49

గీ. మతమునకు దూరంబు మతకర్తలకు దగుఁ బరమె కానియితరమరయ రుగద
రాజులిహపరంబులోఁ జనుగనఁదగుఁ, గానలాభరహితకలహమేల? 50

గీ. మానికిన్నియుకవిపల్కు జ్ఞానిశ్యథయు, పండితోక్తులురిత్తలేపదడొనచ్చఁ
గానవచ్చినయతిచాల గణ్యుఁడగుట, వారితోఁగలహింపఁగవలదుమనకు. 51

వ. ఇదియెల్లనిట్టులుండ. 52

ఉ. ధన్యుఁడుధాత్రినాయకుఁడు ధారుణినేలఁగమర్త్యకోటియ
న్యోన్యహితంబుసంపదయు హాయియుదంపతులింపునింపున
న్యోన్యసుఖానుకూలత లనందఫకీర్లును సాధుముఖ్యులా
మాన్యులుతుష్టిఁబుష్టిఁగన మంచిపనుల్ఘటియించుమెప్పుగన్. 53

వ. అనునట్లుప్రజాపాలనం బొనర్చుటయుక దాకీతిఁకరంబనుడు బంధుజనంబులెల్లరు
నిరుత్తరులైన నొక్కఁడుమాత్ర మిట్లనియె. 54

గీ. అందులకెకాదెతామిచ్చినట్టియాజ్ఞ, వారిదైవంబులైనను వారిపిలుపు
విన్నఁబోవలెలేకున్నఁ బిన్నపోరె,మరలవత్తురేవారలుమహితులైన?. 55

వ. అంతనమ్మతియొక్కరుండిట్లనియె. 56

క బమ్మన్ పుకారెగాతో, బొమ్మలై కసాచెలోగెబోలెతమామా
హిమ్మత్సేఆయాపన్, గమ్మత్ హుయియ్యాకు ఆనెగయహిక్మత్సెబ్. 57

వ. తుదకొక్కవయోవృద్ధిట్లనియె. 58

గీ. అయుఖుదావంద్ తక్సీర్ ఆ.స్కెమర్జి, జైసహైవైసకర్నేబిచార్ కెంజి
దుష్మనాహాతొహిందువాదూర్ఖడింగె, కామ్ఎహ్ దేఖ్నెపర్వర్దిగార్కెనామక్

వ. అనుచుంబర్యవసానంబునఁ బ్రభువర్యుచిత్తానుసారంబుగనే కార్యంబుఘటియింపఁ
బడ దీర్మానింపంబడి యిక్కడివృత్తమిట్లుండనయ్యతి వరేణ్యుండప్పతిపురప్రాంత
క్షితితలంబుననె మున్నువిడిసినయన్నెలవుననె నిర్మలమానసుండై నిష్ఠనూనియ
ష్టాక్షరీ మహామంత్రానుష్ఠానంబుసేయ. 60

క. ఆగమశాస్త్రోక్తంబగు, నాగతినిబురశ్చరణము నారంభించెన్
రాగముభోగములుడుగువి, రాగియతండగుటదానరపింగననయ్యెన్ 61

గీ. సెల్వపిళ్లెరాయచిఱు విగ్రహముతక్క, విగ్రహంబులెల్లవెడలివచ్చె
సెల్వపిళ్లె లేవఁజిటుకునఁబట్టైను, బీబికదలకుండఁబ్రీతిబలిమి. 62

గీ. ఘల్లుఘల్లుమనుచు గజ్జెలుమ్రోయంగ, నటనమొనరసల్పనాతియపుడు
చిత్రమరయుచుండఁజె న్నారెఁదటియని, తళుకుమెఱపుభంగిఁదరలెబొమ్మ. 63

గీ. ద్యుతిరయంబునఁ బాయఁగా దుర్లభమయి, దృక్కు నిలుపఁగలేరైరి ధృతిఁ జెడిరి
ఇంతులెల్లరు నారీతి గంతులిడెడి, చంగిమే చూచుచుండిరి సకియతోను. 64

వ. అప్పుడు బీబీసాహెబా తండ్రితోఁ దద్విధం బెఱుకపఱప రయంబునఁ దన్మందిరంబు
నకుఁ జేరనరిగె. 65

క. చెల్గయె పుథలా బావా, భూల్గయి మేకీ సెదో స్త్రీ ఫ్రుఫ్ లీయే కోహ్
చెల్గయినా చ్తేనా చ్తే, దల్గై బత్తా య్యామ్ముఝ్కు దేఖ్నే ఖేజ్జీ. 66

వ. అని విన్నవించిన విని యాటలభ్రాంతిని యనుచున్నదనుకొని పాదుషా 67

క. బచ్చీ బేటీ మెహర్క్యా, కచ్చా కామ్ హైరె అపణ్ గయె సో ప్రుథ్వీ
పిచ్చే ఘూండ్వానా కేం?, అచ్ఛే పుత్లా ఇదిలాంవు అప కేస్లే. 68

క. అంచవ పుడాసుత నంచియు, సంచితరత్నాళిఁ గూర్చి యట్టివె బొమ్మ
ల్కాంచనమునఁ జేయుండని, కాంచనకారులకు నాజ్ఞఁ గడువడి నొసఁగెన్. 69

క. ఆవిధము నబీబీకై, కావించిరి నజరుగా నుఘనవిగ్రహముల్
దేవియు వేవియు నొల్లక, రావింపఁగ లేవె బొమ్మ రాజవిసీరో. 70

క. అనితండ్రిఁ దూలనాడఁగఁ, దనయాం వినుమంచుఁ బలికెఁ దగ వే హిందూ
జనవిగ్రహంబు లేటికి?, మునివరునకధీనమయ్యె మురిసి పరుగునన్. 71

క. చనెఁ గాదె మంత్రబలమునఁ, జనరాదదు గంగ మరల జగడముము నెగాఁ
జను దేరకు మ్లేచ్ఛాయను, మనవారలు విన్న నగడుఁ మాటలోఁ బో. 72

వ. అనుచు యుక్తాయుక్తంబు లెఱుకపఱప నాతం డింత పల్కెను. 73

గీ. మంతనముఁ దెల్ప సిగ్గున మాఱువల్క, లేకయుండిన నదె మోదలీలయంచు
నిర్గమించెను బాదుషా సెలవునకును, అంతసంతాపమెదఁ జెంది యింతి నిలిచె. 74

వ. ఇచటి విషయ వైచిత్ర్యంబు లిట్లుండ నచ్చటి యతివరుం గాంచి తచ్ఛిష్యముఖ్య
బృంధంబిట్లనియె. 75

గీ. సెల్వపిళ్లె నాదచిఱు పైవరాయఁడు, జాగుసేత కేటి చందమనఘ
తురకబీబి కెట్లు దొరకెను మన దేవుఁ, డెఱుకపఱుపు మయ్య యుద్ధచరిత. 76

వ. అనుచుం బ్రార్థింప వివరించె నెట్లన్న. 77

క. ఢిల్లీశాత్మజ యయిసుమ, వల్లి పయోరాశితనయ వర్ధిలుచుసం
ఫుల్లాబ్జనయన యొకతఱి, సల్లాపముగాను దండ్రి సమ్ముఖమందున్- 78

క. కావలయు బొమ్మలాటకు, మీవలనం జెఱనుబడ్డ మేలిమి బొమ్మ
ల్భావించి కాంచి కోరెద, తేవీలోనరింపు మిటకు దేవర ప్రీతిన్. 79

గీ. అన్చుఁగొమరిత కోరఁగానాదరించి, యష్టచెఱసాలనున్నట్టియందములగు
బొమ్మలన్నింటిఁ జూపినఁబూవుఁబోఁడి, కోరెనీబొమ్మనిమ్మనికూర్మిపేర్మి. 80

గీ. తనయకునుగల మక్కువఁదానెఱింగి, ఆడికొనుమమ్మ బొమ్మతోనవఁగనెకొని
వందనంబాచరింపంగ వసుధనాథుఁ, డబ్జముఖిఁబ్రేమఁదీవించియనిచెనాది. 81

గీ. అదియెమొదలనపాయ సఖ్యంబుకుదిరె, బీబిపద్మావతౌరమన్బిరుదునమరె
విడుచుటకునొల్లకుండిన విధమునరయ, నానుకూల్యమేయదిరహస్యంబటనఁగ. 82

గీ. మంతనంబేమిగురువరామతముకులము, లొల్లరావనఁదెల్లంబఱొల్లకడల
నింద్యజాతినినేస్తము వంద్యమగునె, సంశయముదీఱఁదెల్పుమోస్వామియనఁగ. 83

గీ. పావకునికొండునింద్యమానావెలయునె, యటులెతేజోమయాత్మనికఖిలకులము.
లరయసమములు సందియమందనగునె?, కథలుదెలిపెదవినుఁడనేకములుగలవు. 84

క. ధరణీశత్వమునొందఁగఁ, బరమపదస్థుండు పంపఁబడియెడునంచు
స్వరశాస్త్రంబులెచాటునె, చొరయగుమ్లేచ్ఛాధిపుండు దూష్యుండగునే?. 85

వ. ఇదిప్రభుత్వసామాన్య ధర్మంబుదీనికేమి?, వర్ణసాంకర్యవైచిత్ర్యంబొండు
నుడివెదవినుండు. 86

క. రామేశ్వరాభిషేకము, నీమంబుగనేడుసార్లునిత్యంబునుదాఁ
గామితఫలసిద్ధికినై, భూమీసురుఁడక్కభట్టు పొనరింపుచునే. 87

గీ. వ్రతసమాప్తిచేయు వలనదిపెడఁద్రోసి, భిక్షుకైనవాంఛబేలయగుచు
భిక్షుగౌరవముగఁ బెట్టైదరనుచింత, సన్యసించెఁజుండిసన్నుతిఁగన 88

వ. అట్టులనేర్పడియతి గౌరవంబున భక్షింపుచుకాలంబుఁగడపుచుండ.

గీ. పాదుపాతఖ్యాతకష్టబేవార్నసైన, భద్రగజమునుగూర్చిరిబములుఁగూర్ప
నక్కభట్టికినది వైచెనలరుదండ, తత్తిధిష్ఠింపఁజేసిరితత్క్షణమున. 90

గీ. విచ్చుకత్తులుదూసియు వెఱఁగుపఱచి, తురకవర్ణపువిధులను గఱపమెలఁపఁ
బట్టుదలముందుఖల్మానుపఠనకైన, యాహిలాహీతిమంత్రంబు నాస్థఁదెలుప. 91

వ. భయభక్తులు పెనంగొనఁగ నక్కభట్టు తద్వర్ణవిహితంబగు నమాజుకాలనియతిని
గుఱ్ఱైతెఁగి 'లాహిలాహిలిల్లిల్లాహ' 'యాహిలాహిలిల్లిల్లాహ' 'మహమ్మదురసూ
లిల్లాహ' అను ముఖ్యమంత్రంబులు పాసించుచు నాఖండలోపమాన భోగిరైయెయు
నుదనియ కమనమున. 92

గీ. వర్ణసంకరంపువసుధాధిపత్యమే, యొసఁగెదైవమనుచునూహఁగొనుచు
నొప్పిఁగొన్నయట్టు లొప్పింపనెఱిఁగియు, శివుఁడుస్వప్నమందుఁ జెప్పెనిట్లు. 93

గీ. వ్రతముకల్ల యనెడి మతమునకొరగియు, సన్యసించితీవు సత్వరముగ
నందువలనఫలము నందితివీజన్మ, మిఱుతెఱంగులమరు నెలమిననిరె. 94

క. ధన్యత(గననొకమతమున, మాన్యంగానన్నునమ్మి మానవవర్య
న్యవాన్యాయంబున మెలపెద, నన్యాయమెసంకరమున కాస్పదమగునూ, 95

క. మీరలుభక్తులుభక్తులు. వారలునున్నారుకునవయ వారయెలేదే
తీరెఱుంగలేరుజన్మము, మాజీవయష్టందునిందు మాఱుచు(బుట్టిన్. 96

గీ. ఒంట(బుట్టియువేఱొంటనుంటయొదవ, సంకరంబనికొందురు జాతినీతి
మతినిబట్టియెనీకునిమ్మతముమాఱె, సర్వమొకటియనాకంచు సమ్మతి(గను. 97

వ. అని యీశ్వరుండక్కభట్టు నూఱడించిన విధంబారయంగ. 98

గీ. భగవదుద్దేశ్యమునవొండుభక్కిలేదు, ఈశ్వరునికేల వర్ణభేదేచ్ఛపొడమ?
భక్తులనునిజపుత్త్రిల పగిదినరయు, మతములన్నియుం(దనకుసమ్మతములగుట. 99

వ. కించిజ్జ్ఞులైన నరమాత్రులకె లోకవ్యవహార ప్రవర్తనంబున వర్ణంబులయొక్కయు మతంబులయొక్కయుం గట్టుపాటులకు లో(బడియుంటవిధివిహితంబుఇట్లనుటనె పరమార్థజ్ఞులగు మహనీయులకె యీ విచక్షణంబతచ్చిత్తాను సారంబుగ సమాదరణీయంబుకాదగు ననవలసె విషయమిట్లుండం బరమేశ్వరునికా యీకట్టుపాటులు? ఆతండెవండేదనివేండించిన ననుభవించుచునే బాసంబిలిచిన(బలుకుచు నెటకురమ్మన్నంబోవుచునే మొనర్పుమన్నం జేయుచు(గోరిన భక్తుని నిద్దంపు బుద్ధికొల(దిని ముద్దులమురియుచు(బద్దులదిద్దుచు సుద్దుల(దెలుపుచు నొద్దిక(జూపుచుండువా(డుగాన నతనికిట్టి హద్దులుండవిద్దిట్లుంతము వినుడు. 100

గీ. విగ్రహంబులుచిక్కను వేడబమున(, దఱలుగమెయన్నమరలుట తప్పదిటకు
బీబివిడనాడనేరక బేలమైన, భాగ్యతనుబట్టుమనలకై పాదుపాయె, 101

క. బలవంతులైనవారిని(, దలకూరిచియంపునేమొ త్వరగానలుది
కుక్కలమనలనురోయుండను, చలవారలుపట్టితే(గ నప్పుడుమనకున్. 102

గీ. రాకతీఱునెబీబిన్నిరాకరింప(, దండ్రితరమానె? పాదుపాతలబదరుదె?
కానిచోప్పేటనిల్పుచే ఘనముమనకు(, బరుగులెత్తుటయాయాస పాటునకగు. 103

వ. అన్నందత్పరిజన సంఘుంబదియెల్ల న్వినివింతపడియున్న వారుగాన. 104

క. ఎట్టినిషిద్ధకులంబున(, బుట్టినసదసద్వివేక ములుగలుగంగా(
బట్టినవర్మసఖిత్వము, నెట్టననెడ(బాసిబీబి నిల్పునెకట్టా. 105

వ. అనుచు గురునాన ననుసరించి యొక్కింతకాలంబట విశ్రమింపనీకొనిరి వీరిట్లుండ నగరున బీబీసాహెబా చింతాభరంబగ్గలంబై యున్న విధంబెట్లనిన. 106

గీ. సర్వదాశయ్యవిడువదు సఖులఁగనదు, మజ్జనాదులఁదలఁపదుమాటవినదు
బొమ్మబొమ్మంచు నొకస్మరణమ్మెతక్క, మాఱుపల్కులులేవాయె మఱపులేదు.

గీ. దాదియేమమ్మ దీనికిఁదగినయుక్తి, నరయఁదుంటివటంచు నయ్యతివలనఁగ
దాదిశయ్యాసమీప భూస్థలినినిలిచి, తాల్మిబోధించెనిట్లనితరుణితోడ. 108

గీ. చింతపనియేమి?నీకింతవంతయేల?, వింతగాఁదోఁచునిదియేటిమంతనంబొ
ప్రాణపదమైననాతోడఁ బలుకకుందె?, మర్మముంచక తెల్పవేమధురవాణి. 109

గీ. పక్షిపిల్లలు ఱెక్కలు వచ్చుదనుక, దల్లి వదలనీకటుమీఁదఁదరలిపోవు
నటులెయౌవనమొదవఁగనతివలెల్లఁ, బ్రాణసఖులనువిడుతురు పతులఁగదిసి. 110

గీ. ఐననీకింకవరుఁడంచు నమరలేదు, చేతనమెకానిబొమ్మకీచింతతగునె?
భళిభళీయద్భుతం బయ్యెబాగుబాగు, కారణముఁదెల్పఁగదవమ్మకరుణయుంచి. 111

క. నానాఁటికిఁదనుకార్శ్యము, నూనంబుగఁగల్గుచుండ నోర్చుటయెట్లో
దానికిఁదగునుపచారముఁ, బూనకమేమున్నతటిని భూపతికన్నన్. 112

క. బహునిందాభూయిష్ఠత, బహులీబర్తృఫలకును పాత్రులముగమా
కహహామోసమొనర్చితి, శహబాసురెబీబినీకు సమ్మతమగునే?. 113

క. తలఁగట్టియొదిగిలంబడఁ, దలఁపులవోనగూడనగునె తరుణీమణిరో
వలసినపనులనుజేయఁగ, ఫలమొనరునుదైవ ఘటనపనుపడుకోలఁదిన్. 114

ఉ. ఎవ్వఁడురాణివాసమున కెత్తైఱవచ్చెనువచ్చినంతనీ
వెవ్వనిరూపుఁగాంచి మనసీయఁగనొప్పితొనీలవేణినీ
కెవ్విధిభ్రాంతికద్దొతలఁపింత యెఱుంగఁగఁజాలమింకనీ
వెవ్వనిడెందమందునిచి యింతఘటింతొ వచింతెయింతిరో. 115

గీ. పోతుటీఁగజంకుఁ బోరానుబహరాల, నబ్ధిలంఘనంబునతిశయించు
నిట్టిచోటఁజొరఁగ నీశ్వరుండేయగు, నరునకగునెతెలుపు తరుణియనుచు. 116

క. దూషణభూషణమిషలను, భాషించినదాదిఁగాంచి బహాదర్పాబ్రీ
ఆపక్మేరీసఖ్యీ, క్యావక్ హైగవోహీచ్ కామనిపలికెన్. 117

గీ. వృద్ధనారిపతివ్రత వినుతిఁబడయు, యౌవవావస్థలన్నియుయూదిమఱచి
నీకుఁదగునటె నన్నిట్లునిందచేయ, జేతనాచేతనముచేతఁజెప్పవలెనె?. 118

వ. అనియనునంతనెదద్దరిల్లి యాపెద్దముద్దియయ్యల్లముద్దుముద్దియసుద్దులకొద్దికపడి. 119

గీ. తెల్పఁగదవమ్మ యాగూఢదివ్యచరిత, మేయుగంబందు నెవ్వారునెఱుఁగఁబోరు
బొమ్మయంచునెయే మెల్లనమ్మియుంటి, మింతయేకానియితరమే మెన్నఁగలము?.

వ. అనుచుదాపునకుఁ జేరిపరులఱచక్కదిద్దుచుఁ గూర్మినెఱపుచువినబీబియిట్లనె. 121

గీ. ఆత్మవాంఛ నెక్కై కొన్న యాటబొమ్మ, బాల్యముం గోలె నాజంటఁ బాయకుండ
యౌవనాంకురితాంగినై యలరునపుడు, మేనిస్పర్శంబదొక్కింత కానరయ్యె. 122

గీ. అలగజోదర్శనోత్సవ మైననాఁడు, పేరటాండ్రెల్లఁ గూడియుఁ గూరిమి బహు
శుభములొనరించి యిడిరిగా శుద్ధజలక, మదియె మొదలుగఁ బ్రతిరేయి ముదమొదవఁగ.

మ. జలకంబాడిన నాఁటిరాత్రి నెవరీశయ్యం బ్రతిష్ఠించిరో
చలనంబింతయు లేని విగ్రహము చంచత్కాంతితో నొప్పుచుం
దలఁగన్ లేవఁగ డిగ్గఁ గంటి మదనాస్త్రవ్రాతపాతవ్యథా
కలితన్నన్నొనరించు రూపమిఁకఁ బైఁ గన్పట్టవింతై కనన్. 124

క. కులశీలవివేకంబులఁ, దొలఁగక నయులందు నిలుచు దుర్భరమదన
జ్వాలనము సర్వాంగంబుల, నెలకొనదటె దాకొనంగ నిలువంగలరే! 125

క. కనులకు మిఱుమిట్లొనరిచి, కనుమూసియుఁ దెఱచునంతఁ గన్పడ బొమ్మై
ననవిల్తుఁడోల సెమనమున, ఘనమగు మోహంబు మీఱఁ గళవళపఱచెన్. 126

వ. అంతం బ్రపంచంబు మఱచి సిగ్గువిడిచి భయంబునడఁచి యలబొమ్మ నాపాన్పునఁ బవళించియుండ నేనాదటే నిలిచియుంటిఁ గానఁ జేతులు మోడ్చి జోహారొనర్చి నే కన్నరూపము నుద్దేశించి యది పొడము కారణంబగు విగ్రహంబుం గనులఁ జూచుచు నిట్లంటి.

గీ. విభవయుత రూపమును దాల్చి విమలచరిత, యన్యరూపము ధరియించు టవసరంబె?
మరులుకొల్పుచు ముగ్ధకు మదిఁగలఁగఁగ, మాయమై తేటి మర్యాదమోయధీశ.

గీ. మోహనాకారలేలెమ్మ సాహసాంక, నీదు నిజరూపము నెతొల్పు నిరుపమాన
నీయధీనంబ నామేను నిశ్చయముగ, సంశయంబేల డాగంగ సరగ రాఁగ 129

గీ. మానవతి నేకతంబున మనసుకరుగఁ, గనినపురుషోత్తమా నీవ కావె పతివి?
కానుపింపక యుండినఁ గార్యమున్నె?, ఆదుకొని నిల్పుమిఁక మీఁద నాదు మేను.

మ. వదనన్నావరనాదెసన్నిలువరా వాంఛించియున్నానురా
దరహాసాంచితమైన నీమొగమునం దమ్మిక్కైకన్నానురా
వరవక్షోజయుగంబు నీయురముపై వ్రాలంగనుంకించులే
వరజాగేలరయేలరాచిఱుదొరా పైకోరఁ బైఁగోరలే, 131

వ. అని యేనువలచి యడుగ. 132

చ. కనుఁగొనవింతరూపమది కానఁగనయ్యెను విగ్రహంబునం
దనువుగఁ బట్టుసంభ్రమము యారెవిలాసఁపుఠీవినైఖరు
ల్కనులకుఁ బండువయ్యె నిజ కాంతునిఁ గా నెదనమ్మి భీతివో
మనసును జక్కఁ జేసికొని మక్కువ నెక్కొనఁ గాంచితింగదే. (అంత) 133

పంచచామరము.

జమీన్పరాగహైసొలోగ్ నన్మ్రన్యాభిసాధువా
తుమారనామ్ధ్యాన్ కీ యెతో జబీచ్ పాలెనా
తుమామ్పండితౌకహింగతహ్కె వైసహీఅబీచ్
హమారెపర్ ఇనాయతౌప్కి ఆయిసామ్నెఖడ్గయే. (అనుచు మొదలిడి) 134

చ. శ్రుతిహితరాగ మెంతయును సొంపుఘటింపఁగ షడ్జమందరా
తతమృదునాదసంగతిని దానముగాబహుతాళయుక్తిగా
నతులవిలాససన్నుతుల కాస్పదమౌనయకీర్తనంబుల
న్నతినుతిసల్పసాగితి మనంబుననాతఁడువొంగిలొంగఁగన్. 136

క. కావేరీతీరమ్మున, నావలెనేచూడుకుడుత, నాంచారంబ
న్భావించురాజమన్నా, రావేగమరావెయంటి రహిఁబైకొనఁగన్. 136

క. ఏనట్లనలేనగవున, మానినిమరుదీపకళిక మత్ప్రాణసఖీ
దీనతమానవెనిన్నిక, నౌనావీడంగనాకు నని చేఁబట్టెన్. 137

చ. అనుచునెయింకదివ్యమగు నాకృతియేమదొ చూపినంతనేఁ
గనుఁగొనఁజాలలేమిఁదగెఁ గందళితాంతర విభ్రమంబుతో
ఘనతరఘర్మబిందువులఁ గాంచిభయంబుడుపంగఁజేరర
మ్మనికురులిట్టిచక్కనిడ నాగితినంతవికారమేగఁగన్. 138

మ. స్మరతాపంబదిమీఱెనొక్కొయనుచు న్సయ్యాటకుం దార్పముం
గరమాహ్లాదముఁగూర్పమేనుగది యంగావామపార్శ్వాంకమం
దిడవొందన్నను జేర్చిచన్నుగవపై నిట్టట్టుహారంబుల
న్సరితీర్పంబనిఁగొన్నరీతిఁగననే నైపంగనిట్లంటినే. 139

గీ. తాళుమోనాథపరిణయ తరుణమెకద, తరుణికోరికమాలోనఁ దప్పదింక
నందఱెఱిఁగినపాణి గ్రహణమె మేలు, శాస్త్రగణ్యంబు గావున శంకజనదు. 140

వ. అనియేనన్నమ్మెయ్యలమారిమనోహరుండునన్నుం బేలఁజేసిమాటలముసుగుపఱచుచు.

గీ. అహహ! యేమంటి? పరిణయమదియె? కాదు,దంపతులుకూర్మి నేకీభవింపనిదియె
ఒరులొనర్చినమనసుల కొప్పుటెట్లు?, తలఁపగాంధర్వమే మేలుతరుణియెప్పుడు. 142

గీ. పంచభూతచయంబయాఁ బరమసాక్షు, లంచునమ్మముసందియమునందఁగనేల
మంచుబాసల నేకంబుల మరసల్పి, కేళికొనఁగూర్చెపే యేలకేలుపట్టి 143

గీ. ధీరమతినాచులజ్జనుదారవోసి. నిరుపమానంద కేళిలోనెగడఁగనితి
వేగుజామునవిగ్రహవేషుఁడయ్యె, సతతమిట్టులెనేస్తపుఁ జందమలరెఁ. 144

గీ. తలపకయెయుంటినుద్వాహతంత్రమెపుడు, సమయమనికొంటినమ్మ చాసఖునిప్రాప్తు
దానపల కేఁడు విశ్లేషమానఁజేసె, కార్యమిట్లేటపో సఖీకలనా నెఱుఁగ. 145

వ. అనినవిన్నంబుగా నుడివినగూఢనరిత్రంబునకు నత్యంతవిస్మయాకులిత చిత్త
దైన్యానిసమానంబగు సఖీజనంబులుం దమలోనిట్లని వితర్కించిరి. 146

గీ. హిందువులు విగ్రహంబులయందు దేవుఁ, డున్న యట్లుంచు నర్చింతురన్న విధము
మనకుఁ దెల్లం బెకద యుష్ణవనజగంధి, పొందుచున్నట్టితాపంపుఁ బుట్టువెఱుఁగ.

క. వేమముభావయుఁగనుఁగొనఁ, బ్రోషితభర్తృకయె యనఁగఁబొందికతగన
య్యాషామాషీల్వలద, న్వేషింపఁగవలయుబొమ్మవిధ మెట్లొక్కో. 148

క. దాసన్లకుగురుడంటే, భూసురుఁడంచేయి పెత్తి భూపతినడుగం
గాసరియన్నారంటయు, పాసించెనటంటయేదొ పరువిడెబొమ్మల్. 149

గీ. మాయలాఁడుజోగి మనబీబిబొమ్మైన, నొక్కటిచ్చునేనిఁ ద్రొక్కవచ్చు
నింతసేసెమీఁదనింకెంత చేయునో, అచటికేగుపెట్టులడుగుపెట్లొ?. 150

మ. మనమెవ్వారిన నంగవచ్చునిఁకనమ్మా యామయుండీశ్వరుం
డనురాగంబుఘటించి బీబినిటులన్యాయమోహావారాశిలో
మునుగంద్రోసిమునీంద్రు పిల్పవిననేముండేగనాయంబిదే
యనిమోకొండొక రీతిఁదాఁదలఁచిమో యద్దెన్న నేరోత్తరే?. 151

క. మనమేయనువునగానము, మనతరమాసంధిఁ గూర్పమానినిదేర్ప
న్వినితిమెవిందుమెయెంచును, గనుఁగొనఁగనమానుషంపుఁ గథయిదికాదే?. 152

గీ. సంధికుదురుదనుక జక్కనఁబడదిది, అద్దికూర్పునకునలవికాదు
ఎవాహులిక్కిపల్కులవియివిపల్కుచుఁ, బ్రొద్దుజరుపఁబనులు పొందువడును. 153

వ. అనికృతనిశ్చయలై వాదంబుమెట్టించి ఖేదంబుబుట్టించి ఖేదంబునెట్టించునేర్పున
నాదేవితోఁదాది యిట్లనియె. 154

క. సుశతీయౌవనమమరిన, మదినెప్పుడుబొమ్మెకాంచి మక్కువపడుటం
గదిసెనుస్వప్నభ్రాంతిగ, నిదినిజమావిన్నవార లెదనమ్ముదురే?. 155

గీ. నమ్మకందురుమతి చలనమ్మటంచు, నిజమయందేనినాగుండు నినుమఱచునె?
వానిసామర్థ్యమెఱిఁగితి వగవనేల?, తాళుమొక్కింత తరుణముతానెవచ్చు. 156

క. యాతులగృహస్థులఁజేసెదు, మతిమంతుఁడుసుప్రసిద్ధ మదనుఁడెఱుఁగవే?
సతిపతులఁగూర్పనేర్పరి, యతనింబూజింపవమ్మ యనుకూలంబౌ. 157

గీ. వనవిహారంబుమదిగల వనటఁబాపు, నందుననవిల్తుపరివార మలరుచుండు
అతఁడనంగుఁడువసియించు నటనెనిజము, వేఁగఁబూజింపు మగనినిలోఁగఁజేయు.

గీ. దాడిమోజననిజముని తలఁచినంత. నూచెఁదలమెల్లగా దానినూచనఁగని
ప్రీతినమరిచిముక్కాలిపీటబీబి, దానఁగూర్చుండ సంపంగినూనెయంటి, 159

క. పన్నీటజలకమార్చియు, సన్నఁపుఁబేష్వాజుఁదొడిగి శాలువయోణీ
వన్నెగవైచియురతనా, లెన్నియొకలభూషణము లనిడిరివడివడిన్. 160

గీ. కాంతిమేనిదెమిఱుమిట్లు కలుగఁజేయు, నగలనిగనిగయిను మిక్కిలిగనెసంగు
సరిగెపట్టుల జమిలిదౌసన్నపచ్చ, డంబుముసుఁగిడఁబడిరెమె నాడంబునాప. 161

వ. అట్టియెడనారాజకుమారి. 162

క. కలవేల్పులారజోహా, రెలమిన్మదిఁగల్గు కార్యమీడేర్పుండీ
కలవరపాటిఁకమాన్పుఁడి, తలఁతున్హృదినంచుభక్తి దండము వెట్టెన్. 163

క. బుజుర్గ్ లోగాకహేనా, బజనాబ్ సఆదత్ సె ఖాతాకుఫ్ నై
నజికర్కొన్నె సకుంగీ, హజరత్ ఆదాబ్మహమ్మదాహ్న కుమిలా. 164

వ. అనియిట్లనేకవిధంబుల నిష్టదేవతాభివందనంబు లొనరింప. 165

గీ. భోజనపదార్థములనెల్లఁ బొందుపఱచి, వనవిహారమ్మునకు ముందిపను వెకాదె?,
అమ్మవేవేగ రాగదవమ్మయనుచు, బుజ్జగించిరితగునట్లుప్రొద్దుగడప. 166

క. వీణయుఁజితారుతాంబుర, జాణలుచేఁబూనిశ్రుతులు జతపఱచియునా
వాణీతాండవకేళికి, నాణెంబగురీవిఁ బాడసనబోడివినెన్. 167

క. తబలామృదంగసాజుల, నబలలువల్కింప సాగిరడిసతివినఁగ
న్సబురోసబురోబీబీ, ఖబరట సుఖ్ సబ్ ఖుషీకె కాన్హా గానాన్ 168

వ. ఇట్లాయింతులాదంతి గమననొక్కింతసంతసంపుఁబొంతవమరలించియంతన్వనవిహారగమనోద్యమంబునఁదదనుకూలసన్నాహంబున వెడలనాపెవలన నెలవందుటయు.

క. శ్రీగోపీకుచకుట్మల, భాగోజ్జ్వలగంధసిక్త భాసురవక్షా
గోగణగోపీమోదద, రాగాలాపనవినోదరాజీవాక్షా. 170

మాలిని. సరసిజదళనేత్రా శంకరప్రాణమిత్రా, హరిపదమపవిత్రా అంబుదప్రాయగాత్రా
వరదవిమలనామా వైరిదైత్యాళిభీమా, తరళితముఖసోమా ధైర్యగాంభీర్యధామా.

గద్య. ఇదిశ్రీహేమపాలస గోత్రకామిసెట్టివంశపవిత్ర శ్రీవేంకట
దాసపుత్రపేరమ దొరాఖ్యసుకవిమిత్ర
ప్రణీతంబయిన యాదవాద్రీశో
పాఖ్యానంబునందుం
బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీవిశ్వనాథమిత్రా, శ్రీవాణీశాదివినుత శ్రీవత్సాంకా
శ్రీనతశ్రితజనవరదా, పావనశ్రీవేణుగోపబాలసుశీలా. 1

వ. అవధరింపు మవ్వలి వృత్తాంతం బెట్టులన్న. 2

క. సెలవందియపుడ వేగమ, చెలులందఱుఁ దమకు నున్న చిత్రపదార్థం
బులు చేఁగొని పెడతెఱవున, నలరింతము సఖినట నెడు నాసక్తి మెయిన్. 3

క. ఆరామవిహారమునకు, నారీమణులెల్ల నిల్చి నగుమొగములతో
వారిజవిలసత్కాసా, రారామముఁ జూడఁబడమె యమ్మా యంచున్. 4

గీ. పంచశరుపూజనొనరించుపనిగలదట, కేగవలె వేగనిఁక జాగ దేలయంచు
కదమ్రై హాస్యధర్మ్యోక్తి కామహమ్కు, మాయినాఁగ నెబీబి సమ్మతమునొందె. 5

సీ. ఖీన్నాపుఫేష్వాజు కెందామరలనిగ్గు పైకుచ్చు కింజల్కపటిమనొప్ప
సెటిబనారస్ఓణీఁ బరగుజరినజరుసుమపల్లవభ్రాంతినసురఁజేయ
పాపఁటబిండీలబహురత్నములు ముఖచంద్రుసన్నిధి నుడుసమితిగఁదగ
మణిఖచితసువర్ణమయమగు కీల్జడ వెనుబట్టరాహువుననుకరింప.

తే-గీ. తళుకుపై జార్లుపాం జేబులొలసి మెఱయ, గొనుపిం జెలఁట్టిట్టు గంతులిడఁగ
గొనునసియాడమద హంసగమనమునను, బ్రీతినుద్యానకేళికి బీబివెడలె. 6

మత్తకోకిల. మంజుకుంజలతాగృహంబుల మాలతీకుసుమాదులు
న్నంజవేళకువిచ్చుకుట్మలజాలముల్రమణీయము
ల్వంజుళాగరుజాతులుంగదు వన్నెకెక్కినమల్లెలు
ద్రంజిలంగనవచ్చిరప్పుడురంగ నేత్రలు వేడుకన్. 7

సీ. చందనపిచుమందమందార ఖర్జూరనారికేళ మధూకసారసములు
జంబీరమాధవీచంపకతక్కోల మాతులుంగలవంగ కేతకులును
భల్లాతకీశింశుపపలాశచూతనాగా మ్లాతపున్నాగహల్లకములు
కందరాళశిరీషకదళీకదంబకకుందనింబాశోకకురవకములు.

తే-గీ. సారిదిరాజిల్లఁగావాని సురభిఁబూని, మారుతము సేరఁగా సారనీరమలర
శుకపికారావముల శ్రీవిసొంపునింప, వేదనంబాయనాచాయ వెలసెబీబి. 8

చ. సకలచరాచరప్రసర చారువసంతమదొటనచ్చుట
న్వికసితచంపకోద్గమనవీనసమీరవిలాసవైఖరు

ల్మకపికనాదసంకులపుఁ జోద్యమునొక్కఁటగో చరింపఁగా
నకటవియోగినీజనులకాదరు వొప్పునెయెట్టులెంచినన్. 9

గీ. పిత్తమెచ్చినమధురంబు వెగటుగగతి, విరహిణులకు వసంతపువేడబమున
బాధకములయ్యె గంధానిలాదికములు, ఆపదనువిషమగుఁగదయమృతమెన్న. 10

గీ. ఉవిదతాళకసోలుచు నున్నదెఱిఁగి, చెలులుపువ్వుఫలాదులుసేకరింప
నోర్చిమన్మథునకు షోడశోపచార, పూజలొనరించి కేల్మోడ్చిపొగడెనిట్టు. 11

క. స్మరనీకును మ్రొక్కెదరా, పరిపరివిధములనునిన్నుఁ బ్రార్థించెదరా
బిరబిరననునాథునిఁగూ, ర్పరనిత్యానందనిలయ పదరాగదరా. 12

క. మన్మేరిచురాయాహై, పన్మెరఝూక్కభూల్గయాశె 'పాప్ బిచారీ
జన్మహరాజాప్క్కయె, ప్దిన్మరెఝుభేజీ' కహాశెదిల్వలతారే. 13

వ. అనుచు మన్మథుం బ్రేరేపించుచు బీబీసాహెబాయుండ. 14

ఉ. అంతటసెల్వపిళ్ళమది కాయమనామముజ్ఞప్తిరాఁగఁదా
మంతనమందుఁబల్కినది మాయలటంచుఁ దలంచిప్రీతితో
నెంతవిచారమొందెడినొ యేఁజనఁగావలె నంచునాత్మలోఁ
జింతనసేయనేవిహగ శేఖరుఁడప్పుడ మ్రోలనిల్చినన్. 15

వ. అప్పట్టున నొప్పంగల విషయవైచిత్ర్యంబు లెఱింగి కర్తవ్యంబాలోచింతమనికొని
ముందిట్లనియె. 16

గీ. నాదువిశ్లేషమునకోడి నర్మపుదశ, బీబినాంచారిసంతాప భీతులఁబడి
మఱచితినటంచునన్నును మనమునందు, వనరుచున్నాఁడుదడవాయెవైనతేయ. 17

గీ. నర్మసఖుఁడవుతగుదువు మర్మమెఱుఁగ, నొరులకలవియెయటకేఁగ వెఱవొనరునె
దూతకార్యంబయైనను నాతికడకు, నిన్నెపంపఁగఁదలఁచితి మిన్నవగుట. 18

గీ. నీవటుద్యానవనమున నిలిచికనుము, వారువిహరింపవత్తురు వలనదెయ్యగు
స్త్రీలకొక్కెయెవారిలోఁ జెల్లుఁగాన, పరిణయోద్యమమునకు నేర్పుఱచిరమ్మ, 19

వ. అని నిజనాథుండు పనుప గరుత్మంతుండు నమస్కరించి. 20

గీ. భాగ్యమంచును వేంచేసి భవ్యమైన, తోఁటలోననుజాటుగాఁదొలఁగినిల్వ
నొక్కపొదరింటిమాటున నున్నతఱిని, బీబివిహరింపనటువచ్చు వీలుగుదిరె. 21

ద్విపద.

శుకశారికావళి సొంపునీక్షించి, పికనాదమెంతయుఁ బ్రీతినాలించి
రాజహంసలకొప్పు రామణీయకము, నోజకేకులకొప్పు నొప్పిదంబరసి

కోరికఁగిజిగాని గూడులమెచ్చి, సారంగములయీల సారస్యమరసె
పక్షులొండొంటిని బాయకయుండు, లక్షణమీక్షింప లావణ్యోమరులు. 22

గీ. అతులశృంగారవనవీధు లందుఁజనుచు, లతలురతనాలవన్నెల వితమునఁదగ
విరిసియుండినవైఖరి వింతనీనఁ, బుష్పాదులనిండియుండిన పొదఁగనెఁగద. 23

గీ. అదరువాటునఁబోదరింట నగబడియెను, నరుఁడో దేవుఁడో ఖగరాజో యెఱుకపడదు
అతులవిభ్రాంతినందు చయ్యతివలెల్ల, నదబుగదియించియాదాబ్ హజ్రతనిరి. 24

గీ. బీబిదైవజ్ఞ కావున భీతిలేక, గడగడవడంకుపడఁతులఁ గడకుఁద్రోసి
ముందునకువచ్చితానను బందెగియని, యెట్టయెదురుగఁదానుండి యిట్టునిలచె.

క. పరులెవ్వరు రాఁగూడదె, పురుషుండవునీకిటెట్టు పోసఁగెను రాఁగా
నరఖగరూపము లొప్పెడిఁ, గరమాశ్చర్యంబిదేమి గారడిచెపుమా. 26

క. ఎవ్వరివాఁడవునీపే, రెవ్వర్ణంబులనుగూర్చ నేర్పడునిటకీ
వెవ్వరుపనుపఁగవచ్చితి, వవ్విధమంతయునుదెల్ప నగువేనాఁగాన్. 27

గీ. యాదవాద్రీశభృత్యుండ నాదుఁదల్లి, గరుడుఁడను పేరఁబరగుదుఁ గాంతునతఁడు
నీదుసేమంబుఁదెలిసెడి యాదరమునఁ, బిలిచియంపఁగవచ్చితి బీబియిటకు. 28

క. ఆతఁడులోకాతీతుం, డాతఁడుసర్వేశ్వరుండు హరహితుఁడమలుం
డోతల్లి నీపయింగల, ప్రీతిన్నిన్నాదరింపఁ బ్రియపడియున్కిన్. 29

క. తనుబాయునీవుమనమున, వనటంబొందెదవుగాన వలదనిదెల్పం
బనులింకఁ గొన్ని చెప్పను, ననుఁబంచెనుజననిబీబి నాంచారియనన్. 30

క. ఓహోనేఁడుసుదినమా, యూహన్నెయాదిరాక యొదవినదోకో
మోహావేశపుభ్రాంతులి, వాహానిల్కడనుబొందు టద్భుతముకదా. 31

గీ. అయ్యతనమీఁదిభ్రాంతినా హోరమెఱుఁగ, నిద్దురెఱుఁగనుబ్రాణముల్నిలిచెనెట్లొ
బొందిమాత్రమెకాన్పించుఁ బొందికచెడి, సాక్ష్యమీయదెయంగకార్శ్యంబనీకు.

క. నన్నిట్లువిడిచియేగుట, మిన్నంచును జెప్పుచుంటి మీప్రభువునకే
యెన్నికనాయమెచెప్పుమ, తన్నేనమ్మిననుజులుక తనమొనరుతురే?. 33

గీ. అబలయిదినన్నునేపాటి హానిఁగూర్చు, ప్రబలుఁడాతండుదాసర్ల ప్రభుఁడుపిలిచెఁ
బోదమంచునెపరువిడు మోదమెకనె, తగునెనాఁగనెయిట్లనె ఖగవిభుండు. 34

గీ. అబలవెట్లౌదునీవుక్షీరాబ్ధికన్య, కళనుబుట్టితిబీబిగాఁ గాననెహరి
నిన్నువరియించెమనసిచ్చినన్నుఁబనిచె, నింకనేటికిమాను కళంకమమ్మ. 35

క. అనఁగవినిబీబియిట్లను, ఘనుఁడాతండాయెమీరు కలభృత్యులుగా
నొనగూడినారలైతిరి, ఘనతకులోపౌనటంచుఁ గమ్మదురుగదా. 36

గీ. అంతరంగదూతవై ననునీతోడ, నంతయేలచెప్పనతఁడుతాను
ఎంతలాడకున్న నింతలోఁబనివట్టి, నిన్నుఁబంపునయ్య? నిజమెఱుఁగుము. 37

క. గాంధర్వమేలనిక్కపు, బంధుత్వముఁగూర్తురన్న భంగపఱచెనం
బంధమెయనువుగనుండిన, బంధింపకవిడుతునెతనుఁ బైటచెఱఁగునన్?. 38

గీ. బూటకపువాక్కుటంచును మున్నెఱిఁగినఁ, గూటమునకేల యొప్పుదుఁగోరినటుల
సాటివారలలో నగుబాటొనర్చి, దాటియేఁగుచునన్నేల తలఁచెదరల?. 39

క. కాదమ్మా! యనవినివినఁ. గాఁదగుమేల్గలదటంచు ఖగపతియన్నం
బాదుకొనియున్నకిన్కను, దాదేవియునిట్టులనియెఁ దగవెఱిఁగింపన్. 40

క. తానెవ్వఁడొయేనెఱుఁగను, కానంగావచ్చెఁ దానెకౌఁగిఁటఁజేర్చెం
దానేమరలునముంచెను, దానేనన్నిట్లువీడఁదగవాఖగపా. 41

క. ఏమియెఱుంగనిముగ్ధకు, నేమేమియొనేర్పితెలిసి యెచ్చటికకురా
నీమెయిమోసముచేయుట, తామున్నెఱిఁగినను డింపఁదగవాఖగపా. 42

క. మాతండ్రితోడఁజెప్పెద, నీతంబుగఁబెండ్లియగును నిర్బాధకమౌ
నాతుఁడపడకనవినకపు, డాతెఱఁగునఁగూడెఁ దగవదగునాఖగపా. 43

క. తానిప్పుడెపుడుదొంగగు, నానీమంబునకెనన్ను నలవఱచెవెసఁ
దానేగనేనెటేగఁగ, నానోయీచెప్పతగవి దగునాఖగపా. 44

క. బాసలుపెడఁగాఁద్రోసియు, మోసంబుగనన్ను ముగ్ధ ముప్పులఁబెట్టం
బాసియుగంతుల్వేసియు, దాసుఁడపిలువంగఁబఱుగు తగవాఖగపా. 45

గీ. ఇవ్వియన్నియుంచి యిప్పటినాగతిఁ, జెప్పికొందమన్న సిగ్గటుండ,
నమ్మరైరెచెలులు బొమ్మతోపొత్తంట, బీబికట్లొప్పుట్టెఁబిచ్చియండె). 46

క. నీవుమహాత్ముఁడనౌదా దేవునిగుత్తైతెఱిఁగినట్టి ధీనిధివగుట
న్నావెతలన్నియునేఁడే, యేవాకొనితింతకాలమేమని యెఱుఁగన్. 47

వ. అనియనియొక్కింతయూరకున్న నాదేవితోవిహగేంద్రుడిట్లని విన్నవించె. 48

గీ. ఐనదేటికిఁదల పఁగానఖిలజనని, ముందుఁదానిన్నుఁ బరిణయమునవరింప
నున్నమాప్రభుఁడది మీకువిన్నవించి, యత్నమొనరింపుఁడని తెల్పననిచెనన్ను. 49

క. అనియాతండనఁగావిని, మనమునసంతోషమొదవ మురులింకెదుగ
న్వినతాతనయునకనియెను, మనవిగనొకమాటఁదెల్పు మన్నాధునకున్. 50

గీ. ఇపుడుమొదలిడిపరిణయ మేర్పడంగఁ, దగినయారాయ భారముల్ధరణిపతికి
యుభిపతికినైనసెప్పుడొ జతపడుఁగద, తాళలేనింకక్షణమైనఁ దన్నుఁగనక. 51

క. కావునఁదొల్లిఁటియట్టులె, తావకసన్నిధినిఁగోరుఁ దరుణియటంచున్
ప్పావిభునకెఱుకపఱుపుము, నేవేఁజేయింతుఁ బెండ్లినిర్ణయమంతన్.

గీ. ముందునాకుఁజెలులు ముంగలఁదలయెత్తఁ, దగినదీవియొకటిదారివెట్టి
నిప్పుడున్న తొప్పు మెచ్చుడిగినఁగాక, నాఘనానఁగూర్పనాతరంబె? 53

క. అనియనగరుఁడుండనియెను, జననీసేపల్కు మిగుల సరసంబగుట
న్జనకునకుమనవిచేసెదఁ, బనివినియెదనతఁడు నీదుపలుకే నెఱపున్. 54

వ. అనిలేచిగమనోన్ముఖుఁడయిన బీబిమకలనిట్లనియె. 55

గీ. పోవుచున్న ప్రాణమీ వేళకుమనిల్ప, నిన్నుఁబంపినట్టినీతమెయను
తానిటింక రాకతడవొనరించినఁ, బోకమానదవలరాకుమనుము. 56

వ. అనఁగవినిఖగపతియవ్వా యంతటిమాటలేలయి దెటివ్వనఁబోయి యంతయుఁవిన్న
వించినీచింతమాన్పుదునని యంతలోనదృశ్యుండయ్యె నంతవిషాదియున్న ముఖార
విందంబొప్పనప్పడఁతిం బొడఁగనిచెలికత్తియలిట్లనిరి. 57

గీ. అంగజునిపూజఫలియించి యమరెఁగూర్మి, నీముఖంబిదెకళమీఱి నిర్మలమయి
శుద్ధరాకాశశాంకునిశోభనొందెఁ, దావకాంగములావణ్యధామమయ్యె. 58

గీ. అంచుసౌఖంబుఁజేర్చి రాహంసయాన, విభునిరాకకుమదిలోన వివిధగతుల
యోజనలుమెండుగాఁ జేయుచున్నతఱిని, జెలియలిట్లనసాగిరి చిత్తమరయ. 59

క. పుతలాకిన్కుపఘానత్, సుతరేగీసాదికైస? ఝాట్లోగీమా
సుతరాకెబిచారెహ్సాబ్, జతనప్నెరివాజెక్కకక్కె జల్ది హుకుండే. 60

క. అననేబేఖూబనుచును, మనమునరోషించిలేచి మగూర్లోగా
సునెభీఅహ్వాలెత్నె, మెనహోగాకామ్కహ్నా మేక్యాయనియున్. 61

క. కదరకుఁడీచెలులారా, సదయునితోసాటియెవరు సర్వంసహాలోఁ
గుదురుచునంతయతండే, కదసృష్టిస్థితిలయముల కారణుఁడగుటన్. 62

క. హాయీయాకలిగొనునంతనె, బిరబిరపఱవెత్తియొక్క పిల్లినములునే?
పరువుగగర్జింపుచుఁగరి, శిరమునమస్తిష్కమిచ్చఁ జేకొనెడిఁగదా. 63

గీ. బొమ్మతకుక్కవదంచును బుద్ధిలేక, మున్నుపల్కినఁజెల్లును గన్నులార
భక్తుఁడటుపిల్వనేగిన ఫక్కిఁగాంచి, దైవమనుచేరెఱుంగరు? దానిఁబట్టి. 64

క. మాతండ్రిమావినాహము, చేతస్సంప్రీతిఁజేయు సిరులొనగూడు
నీమతప్పబలుకులిఁకపై, నాతోననఁబూనుచెడుగు నడతలుడుగుఁడా. 65

వ. అని వారలఁగసరికొనిపుచ్చి తదేకధ్యానమున దారికైయే చూచుచున్నంతనక్క
డఁదనయేలికయగు మేలుకోటనాయకు మోహలగరుత్మంతుండువారిలి. 66

క. అడియేన్దాసుఁడనంచును, వడిసాగిలిమ్రొక్కి యనియె వనజదళాక్షా
పడఁతియొకనిముసమాఁగదు, కడువడిఁ బైగార్యమరయఁ గాఁదగునెమ్మిన్. 67

క. అనిదూతవిన్నవింపఁగ, మనమున నిశ్చయమదంచు మాకుం దోఁచెం
జనదింక జాగుచేయుట, వినుమా సంకల్పమొకటివివాహాగాధీశా. 68

గీ. ఘనుకామరూప పుష్పకాకృతి వేఁగ, రామసౌధమునకు రానుబోను
కస్తియింతివట్టు ఘనముగఁబడియుండు, వింతక్రీడసల్పి వెతలుడుపుడు. 69

న. నారాకచిహ్నఁ జెలిపెడు నీరాకకు నెదురుచూచునీ వరిగియునా
నారీమణికిం దెల్పుమి, యీరాత్రియె వచ్చునంచు నే గుమినాఁగన్. 70

గీ. తత్క్షణంబున నేయేగి తద్విధంబు, తెల్పుముఖమున సంతోషదీప్తివెలయ
దూతవేనీవు మత్ప్రాణదాతవరయ, నీకరణివారుగలరేడ లోకములను?. 71

గీ. ప్రాణనాథునికివె వేలుప్రణతులనుము, తన్నుఁ బాసినదినముల నెన్నయుగము
లయ్యెనీలెక్కఁ జేయి యెంతగునోయనుచు, సేఁమచున్నదిదయసేయ వేడుచునను.

గీ. భాగ్యమంచునువిచ్చేసి భాషణములు, విన్నవించెను విభునికి వేడ్కఁగల్గ
సఖియలునుదాను బీబిపోషకునొనర్చు,రహినెసంగుటయెంతయో రమ్యమయ్యె.73

క. ఆకరణిని సింగారము, పైకళ రెట్టింపుసేయఁ బరమముదముతో
రాకేందువదన చెలులఁ, యా్యాకాశమువంకఁ జూచునా పనినుండన్. 74

వ. ఇచ్చట మేలుకోట సామిమ్రోలను. 75

గీ. అమరనాయకునగరట్టు లఖిల మొప్ప, దివ్యభవనపురూపంబు తేజరిలఁగ
వైనతేయుఁడు నిలిచిన వనజనేత్రుఁ, డెక్కె మక్కువ నెక్కె నక్కఱపడి. 76

గీ. చారుతరమగుబీబి నాంచారియిరవు, లలితసప్తమసౌధాగ్ర తలముదానఁ
దారవలెడిగ్గివాఁరెల్లఁ దత్తరమునఁ, జిత్తవిభ్రాంతినొందుచుఁ జెదరియరుగ. 77

గీ. బాలఖేలనవిగ్రహాభాతినెతగి, కానుపించెను జెలులకుఁ గానిబీబి
కపుడనిజరూపమును జూపనా పెయలరి, నాధునకు సల్పెఖుర్నీ షునయవినయత. 73

క. అడియేన్దాసినిభాగ్యము, గడియింపంబడియె నేఁడు కౌతకమనఁగా
నుడువకుమా మోసంబిఁకఁ, గడఁ జాగునకొప్పఁగాదె కారణమన్నన్. 79

గీ. పరమహంసపరివ్రాజభక్తలోల, తరుణికొసఁగినబాసలు తప్పఁబూని
మధురవాక్యమెలాహిరిమత్తునకిడి, మమతఁగావించి మరచుట మంచిదెయన. 80

గీ. భక్తపరతంత్రుల మటన్న పాళ మెఱిఁగి, తొలియుండుటేపత్నికి ధర్మమనుచు
తప్పుపైరింపుమాగమతాంత్రికంబు, లొప్పిదంబులొనర్ప మినుత్తవనరె?. 81

వ. అనుచు నాతండు వల్కు ప్రతివచనంబులు తమకు వినరాకున్నను బీబిసంభాషణంబు నంగని పట్టి యెఱింగినవారు వోలె సఖీమణులా బొమ్మనె సమ్మతిం జూచుచు నిట్లనిరి.

గీ. బాల్యమునఁ గోలెమా బీబి బాహువులను, రాత్రిపవలు లనెడఁ బాయరాని నీవు
మానవోత్తమ గాంధర్వమంగళమని, యొప్పిదముఁ జూపి పెడఁ బాయ నొప్పునయ్య?.

గీ. కూళకూసగోల హేళనపాల్పడె, జాణవై నం దాళఁ జాలరట్టి
వెతలడించిపోతి విరహపు బాముల, నీవెఱుఁగవె బీబి యెఱుఁగకున్న. 84

వ. అనివారనుచుండఁగనే బీబినాంచారి యిట్లనియె. 85

గీ. నీదుమాయల హాయ లెల్ల నిజమెఱుఁగక, చిత్తవిభ్రాంతియందురే చెలులు నాకు
బాల్యమైత్రియ దిరువుర భావములకె, గోచరముగాక యొరులకు సూచనగునె?. 86

వ. అని తమదేవి పలుకు నంతనె బాల్యధోరణి నెఱుంగక తమపైనింకేమి చాడి చెప్పునో యని వేగపడి యిట్లనిరి. 87

క. పదియాఱు వేల సుదతుల, హృదయంబులు మాఱుగొన్న యేలికవనుచు
న్మొదలంటఁ దెలిసికొంటిమి, విదితుఁడవై నాఁడు వరయ విగ్రహరూపా. 88

గీ. మేలుకోటసామి మీ నిజరూపము, గనఁగ దివ్యదృష్టిఁ గలుగఁజేయు
గోపకన్యలందుఁ గూర్చిన చూకూర్మి, మాపయి న్ఘటింపు మదనజనక. (అన్నంత) 89

ఉ. వారల ప్రార్థనంబు విని వారికి మోదముఁ గూర్పనత్తటిం
జారు విమానమెక్కెఁ దనె సత్పథగామిగ నేగఁజేయఁగ
న్ధారుణి కాను పించెనొక తార విధంబున నేగ నేగఁగ
న్వారలటద్భుత ప్రముదవారిధిఁ దేలుచు నోలలాడఁగన్. 90

గీ. ఆవిమానంబయొ కషహారట్టు కాఁగఁ, జెలులు వేగురు నాపురి చిత్రమరయఁ
దిరుగసాగిరి నలుదిశ ల్తేటికనుచు, దంపతులఁ గేళిగృహమునఁ దాము విడిచి. 91

వ. అట్టి క్రొమ్మడ నేర్పడియున్న సమయవైచిత్ర్యంబు వర్ణింప. 92

సీ. ప్రాగ్వాసనామిత పుణ్యాను భవమునజతపడ్డ యల స్వర్గసౌఖ్యమేమొ
బ్రహ్మానందంబు సతులమ్మగా నిచ్చు సిరిసంపదలఁబోలు చెలువమేమొ
విరహిణీజనులను వేటాడ వెడలిన కందర్పుది విటిదౌ కాంతియేమొ
జారచోరులనాపఁజగ దీర్చఁడింటిలో పలనుంచు దీపంబు వెలుగొయేమొ.

తే.గీ. నాఁగనొప్పెడు కౌముది బాగుగదగు, లలితబహుపుష్ప సురభితమలయమారు
తమ్మొ ప్రెమ్మెలై ప్రేమ్మను నెమ్మదిచెడి, జడలదారులు రాగులై వెడలరెకట!. 93

గీ. పుష్పకాంతిః ప్రదేశపుభూరివిభవ, మరయనిష్కామి కామిగాకగునె నిలువ
నట్టుల ఘటను సఖియులా యంతయుఁగని, ఘనుని మహిమంబుఁ దలఁచిరి కాంతు లౌదవ.

గీ. విరహతాపోజ్జ్వలంబుగ వెతలుగలిగి, కాముకులుగనుమమతయుఁ గలుగఁజొచ్చె
దేవిసేవింపుచుంట నీదివ్యమహిమ, లరయనోచితిమంచప్డు మురియఁగనిరి. 95

గీ. ప్రాచిదక్షిణములఁగాంచి పడమటదెసను, గనిరిమ్లేచ్ఛాధికారుల ఖడ్గధరుల
నాహవోజ్వలకోపరక్తాక్షిదీప్తి, తాసవోద్గమశిఖ యదవక్రాంచితులను. 96

వ. అట్టియెడసతీమణులాయాసవోత్కర్షంబభి వర్ణించిరెట్లన్న. 97

క. కల్పతరునాసవంబిది, యల్పంబనియెంచనగునె యారోగ్యకరం
బల్పునిబల్లిదుఁజేయును, నిల్పునబాజికిని నెదుట నిర్భయభటుఁగాన్. 98

ఆ. దేహకాంతిఁగనఁగదే దీప్యమానమౌ, సాహసాంకశక్తి సంభవిల్లుఁ
గల్పతరువుధారఘన పుణ్యులకునబ్బు, నల్పజనులకబ్బ నరుదుకాదె. 99

వ. అనితద్వివరంబెల్లమున్న తామెఱింగినవారౌట స్వైవిధంబులఁ జెప్పికొనుచునిట్లు
వీరుండనట సౌధాంతరంబునబీబి. 100

క. అంతటనిష్కపటంబుగఁ, జెంతను మెలఁగుటయెమాని చింతాన్వితయై
పంతమునవొచుగుబీబికి, సంతాపంబుప్పతిలుట సరసుఁడుగనుచున్. 101

మ. పొలయల్కంబలెనోరమో మిడుచునాపూబోఁడి కూర్చుండఁగా
నలకట్టూవుచునంతరంగమున నాయజ్ఞాక్షిసంతాపముం
దొలఁగంజేయఁదలంచి యిట్లనియెనాతో నేల భాషింపవే
యలుగంబూనిన కారణంబెదియొ నాయందేమితప్పెన్ని తే?. 102

చ. అలిగియిటుండనేమి ఫలమంబుజమందును జంచరీకమి
ట్లలుకవహింపఁగానె వరికందులలాభమొ యెంచులోభవౌ
లలనలమానసం బెఱుఁగలక్ష్యము చేయుదురేరువారినీ
యలుకలుకాంచికాదె యిటులారయకుండఁగ దూరమేగుటల్. 103

చ. అనిశముకోపముంచఁ దగదందునివారణ ముందెతెల్పితి
ష్ఘనముగుభక్తపాలనము కంటెనునెక్కువలేదిఁకెద్దియు
న్ననునిటునిందచేయుటిది నర్మిలిభాషణలంచునెంచెదో
కనుఁగొనుమింకనిష్కపటకాంతుఁడవాక్యము నిక్కవంబగున్. 104

మ. మనవిశ్లేషముగొప్పగాదరయనా మానీంద్రునుల్లంఘనం
బనఁగాదుస్సహమెన్ని భంగులనొనన్నాతండు చీరంగనేఁ
జనకున్నంతనె సాహసించియిఁకఁదాఁ జావంగనుంకించెడి
న్మనయీకూటమి వాయనోర్చినది యామానీంద్రుఁగాపాడనే. 105

మ. వదలంజాలవునన్ను నీవరయ నప్పారుండుభూమీశుతోఁ
గదియించెన్నపథంబుఁదాఁ బిలిచి రాఁగం జేసెదన్నన్నటం
చదిగాకున్న నిఁకేమి కావలయు నా యందుండు నానమ్మిక
ల్చెదరంబోవవె భక్తరక్షణము నేఁ జేయంగ లేకుండినన్. 106

వ. అని యాతండు పలుక విని వినియొక్కింత తడవునకు మెల్లన మోమెత్తి. 107

మ. అనఘా దేవరయుక్తులందుఁ బరిహారాధారమేచుండిన
న్ఘనకేళింజను బాసలం దలఁపనౌఁగాకీవిధం బంతయుం
దను తాపంబడఁపంగఁజాలునె మనోదార్ఢ్యంబుఁగల్గించు నే
యనిశంబున్విడ నాడనంచ నెడమీయా నల్విరుద్ధంబుగాన్. 108

చ. చనుచుఁదలంపకుండినదె చర్చకుఁగారణమెట్లు కాదు! నా
మనమున ధైర్యమెట్లగుఁ బ్రమాదముతోఁ పమియే నెఱుంగసూ
వినఁగనరాణివాసమిది వీనులుఁగన్నులు రిత్తబోత్తలా
మనము కలంకఁగుందుటను మానుచు నెట్లవి తెల్పలేనినై 109

వ. అనుచు నింకింక నేమేమి యోపలుకునట్లున్న జాడంగాంచి యాప్రోడసందిచ్చినం
బసందు చెడునని ముందునకు జరిగి.

గీ. నీదు సాహసవాక్యము ల్నెనువిననె, బయలువెడలితివచ్చితిఁ బంతమేల?
వలదు వెన్కటిచింతన వాదులేల?, తప్పులెన్నకుమంటిఁగా తలిరుఁబోఁడి. 111

గీ. అంచుఁగౌఁగిటఁజేర్చి కొంచనిగొమెనుతిరు, భక్తవత్సలబిరుదును భద్రపఱుప
బొందియరిగినమానస మిందెకలదు, నీదుహృదిలీనమైయుంట నే నెఱుఁగనె?. 112

సీ. కుసుమాంగి నీస్పర్శ గోరంత సోకిన మేనికాకలు దీఱుమీఱుఁజలువ
ఏణాక్షి నీచూడ్కియే మాత్రమానిన నెదకుదురుగ మొద వెడిఁగద
శుకవాణి నీమృదుసూక్తులు వినఁబడ్డ వీనులకమృతమ స్వాద్కకలుగు
పద్మసుగంధి నీప్రక్కనిల్చినఁ జాలుఁబరితాపమును ముక్కుపట్టియాడ్చు.

తే-గీ. మణిమయస్వర్ణవిగ్రహ మరతునెనిను?, నీలమణిరుచినొప్పెడి నెటికురులివి
అధరమిది కెంపుద్యుతిమీఱు సుధనుగేరు, చంద్రవదనరానీ నవ్వె చంద్రికగదె. 113

వ. అంతనింతిచింత వాసియిట్లనియె. 114

క. దేవరకును సాదృశ్యము, భావింపఁగఁగల్గునేడ? బల్కులుకొఱఁతా
శివికొఱంతయ? మాయలు, నావిధములెకావె? మనసుహరియింతుహరీ. 115

గీ. అనుచు నీకోఁబునారత హర్షమంది, కాయములనొప్పు శ్రమజల కణములిగుర
మలయపవనవిహారపు విలసనమున, విరులతావుల నెన్నుచుఁ దిరుగుచుండ. 116

గీ. ఖేచరాంచితపుష్పక క్రీడ వెడలి, సప్తజలధినవద్వీప సంతతులను
జగమునం దెల్లఁగల మహైశ్వర్యములను, అరయుచుండిరి వెఱఁగందు చతివ లెల్ల. 117

ఉ. ఆగతిఁ గాంచి రొక్కచోట మహావిభవాఢ్యుల నింక నొక్కచోఁ
టోఘులరోగహీనులను బుణ్యులనొక్కచోఁ బూతగాథుల
శ్లోకులనొంటనిష్ఠఁదగి సుస్థిరతం జెలువొందువారలం
ద్యాగులనింకనొంట బహుదానపరాయణులైన వారలన్. 118

క. కనుఁగొని రాశ్రమ మొక్కటి, కనవచ్చు మునీశుఁ డొండె ఘనవాదంబు
ల్వినవచ్చు వింతయదియని, యనవచ్చుం గాదె వారలడిగిరలమునిన్. 119

చ. ఇదికడునద్భుతంబు జనులెవ్వరుఁదోఁపరు తూర్యనాదము
లుమ్మదముగ నంబుమధ్యమున మ్రోయుచునుండుట కేమి కారణం
బదియెఱిఁగింపు మాకనుడు నమ్ముని యిట్లనుమాండకర్ణియ
న్సదమలపూజ్యుఁడొక్కముని సత్తముఁడిందుఁ దపోబలంబునన్. 120

క. కుహరీకృతసలిలాంత, ర్గృహమున నచ్చరలతోడఁ గ్రీడాపరత
న్విహరించుచుండ నిట్లగు, మహిళాజనకలితగాన మంజులరవముల్. 121

వ. అవవినుచు నాశ్చర్యంబందుచు నటువాని. 122

గీ. దివ్యవనముల నటఁబలు దెసలఁ గనిరి, నిరుపమానందకర పుష్పభరితములను
భవ్యరుచికరబహువిధ ఫలయుతముల, సారసాంచిత కాసార సలలితముల. 123

క. ఆరోగ్యదాయకములా, హారంబులటంచు నవటి యబలలుఁ బురుషు
ల్త్రీరైనవారటంచును, వారలు వర్ణింత్రుసాగి వచ్చెదువేళన్. 124

గీ, ఊర్ధ్వలోకాళి వర్ణింప నొకరివశమె?, నిరుపమానంబు నానంద నిలయమనగు
నందుఁజనఁగోర్కెలొనఁగూడు నతిశయముగ, నంచు వర్ణింతు రక్కాంత మించు వేడ్క.

క. తొలిరేయి విహారణంబున, బలుతావులఁ గన్నవాని వర్ణించుటతోఁ
దెలవాఱుజామునందుం, గలికి మహాసౌధమునకుఁ గామినులేతే. 126

వ. సకల చరాచర నిర్మాణహేతుభూతుండైయు సతీమోహంబునం జనకపడి యుండి కాన్పించి యటనున్న సెల్వాపిళ్ళేరాయని దర్శించినంతనె పుష్పకంబు డిగ్గి పూఁబోడులెల్ల జోహారులొనర్చి యిట్లని విన్నవించిరి. 127

గీ. మోపమిప్పటికాయెనో మోహనాంగ, మాసహస్రాంగనలతోడ మమతలుడుప
గోపికాక్రీడఁబోలిన కూర్మిసలుపు, కోర్కెయిఁకనిదెయుంచన గురుఁడు వలికె. 128

గీ. సంశయంబేలదానికి? సఖియలార!, యేపు విహరించుతటినది చూపఁబడును
నాఁగనేమొక్కిజాగిరా నారులెల్ల, నింతకన్న ముదమకున్నె యొచ్చుమతి.

వ. అప్పటికివారి నెల్లరవీడ్కొని విగ్రహాకృతిఁదాల్చి విమానారూఢుండై యరిగిమరల,

క. మఱునాఁటిరేయిమాయా, కరపుష్పకనిలయుఁడగుచుఁ గారుణ్యమునం
దరుణీమణిసౌధంబున, ద్వారసద్భుతసరణిడిగ్గెఁ దారయవోలెన్. 131

చ. అనిశము రాకకై యెదుట నారయ నారయ వేడ్కమీఱఁగా
గనుఁగొనఁగల్గి పుష్పకముఁ గాంతుసటంతనె చూడఁగల్గుట
న్మనుటయుఁగల్గెభూషణ మమ్ముల నెల్లర వే భరింపఁగా
నెనరునవార్లితోరమహనీయ హృదీశమనోహరాకృతీ. 132

గీ. మీనకేతుశరంబుల మేనుగంద, శారికాకీరకేకుల సంకులముల
జంచరీకరుతంబులఁ జంద్రకళల, నంగనలమేముతాళమి బెంగవొడమె. 133

గీ. విరహవారాశిదాటింపఁ బరమనౌక, చందమునవొప్పు రాధికా నందదాయి
సౌధమునడిగ్గువేగమే సారసాక్షి, అనుచుఁబొంగుచుఁ జెలులెల్ల హాజరైరి. 134

గీ. కేళికాసక్తబీబియుఁ గేలుమోడ్చి, దాస్యమొనరుపదీవించె దయితుఁడపుడు
స్వారివెడలుదమంచును సరసనూక్తు, లాడనారోహణముచేసి రందఱందు. 135

గీ. సాగరాంబుమధ్య సంస్థితమైయొప్పె, ద్వారకాపురంబు తరుణులుగన
అరియఁగోరిడిగ్గి రాపురమందును, దేజరిల్లుహొయలు తిరిగిచూడ. 136

గీ. అష్టదిక్పాలవరులెయందనవరతము, బలుఖిలేదార్లుసర్దార్లు వాజివహుల
ఫౌజుదారులుయూథము ల్పన్నువారు, నాజికోవిదులోజనై యమరువారు. 137

క. సురనాథునగరమట్టులఁ, గరితురగభటాళియొప్పు ఘనతయునొప్పా
న్సురకిన్నర గంధర్వుల, సరివోలెడిపౌరులొప్పు సంపదలొప్పన్. 137

క. రాసులెనవరత్నంబులు, భౌసిలుబారువులలెక్కఁ బలుతెరగతులం
గాసులుమొహరీల్వరహా, ల్యాసిగనాణెంబులెల్ల భండారములన్. 139

మ. అట్లబృందావనవాటికానఁబడె బహ్వైశ్వర్యయుక్తంబుగాఁ
బటుసంతోషమునొందిమే నెఱుఁగకే భ్రాంతాత్ములై యేగుచో
మటుమాయన్బహుబంధుజాలవిలస న్మాయాయశోదాగృహం
బటుగోపీజనశాలలేర్పడియె నత్యాశ్చర్యయుక్తంబుగా. 141

క. విటుఁడౌసామియటేగఁగఁ, బటిమపుఁజిత్తరువదేమొ భామామణియా
మటుమాయరాధవచ్చినఁ, బటుసోదరియాచుబీబి పనుపడియుండెన్. 14

గీ. గోపికలతోడఁజెలులెల్ల గూర్మిమీఱ, వారివారింటివారితో వీరుఁగలిసి
మెలఁగితిరుగుచు వెన్నపాల్మీగడలను, నారగింపఁగఁగొన్ని నాళ్ళరుగనయ్యె. 14

వ. అంతనొక్కనాఁడు. 14

క. బృందావనరమ్యస్థలిఁ, జందురునిప్రకాశ మొనర సంతసమలర
నందాత్మజుఁడగుమాధవుఁ, డందముగానుమురళిశ్రుతి యనుసంధించెన్. 144

క. శ్రుతిమేళనంబు వినఁగనె, యతిమోహంబావహిల్లె నతివలకెల్ల
న్నుతియించుచుఁ జెంతకుఁబోఁ, బతులూహలు సేయునట్టి సాహసమొదవెన్. 145

గీ. రాగులయిరి రాగాలాప రమ్యమరసి, లాహిరియటూనసాగెల లనలకపుడు
పరవశాయత్తదేహ విపాటవమున, మరుశరంబుల దాడికి మమతలాదవె. 146

గీ. ప్రాణనాథునిఁగనకిఁక బ్రదుకఁగలమె, యనెడునాసాహసోన్మాద మంకురింప
బంధుగోపికలానరించు భంగిఁజెలులు, విరహవేదనకోర్వక వెడలిరపుడు. 147

క. సురకిన్నరగంధర్వులె, మురళీగానామృతమున మోదాత్మకులై
యరయుచుదివినటునిల్వఁగ, నరులెంతటివారుజ్ఞప్తి నానలు వెలయన్. 148

క. పశుపక్షులెల్ల నచ్చట, నిశియనినిదురింపఁబోవె నిర్మలహృదితోఁ
బశుపాలకుమురళీరవ, వశతనువిడకేడవాడ వశియించెసదా. 149

గీ. నెమలిబుధమజము నెఱిఁగ్రౌంచపక్షియుఁ, గోకిలాశ్వకములు గుణవివరణ
స్వరములేడిఁటికిని సాంకేతసంబంధ, సాక్ష్యమిచ్చునట్టి చక్కనిలిచె. 150

గీ. అంచసింగముభేరుండ మలహారిణము, సాళువముజిల్కశారికల్సరిగమలను
స్వరములకునై నవాహన సరణిఁదెల్పఁ, బెంపుమీఱంగ మెలఁగెను బెఱుకులేక. 151

గీ. జాజిసంపంగిసురపొన్న లోజవిరిసె, మల్లెకేతకికరవీర మంజులములు
గీతసుస్వరమేళనఁ గీలుకొల్పఁ, దత్స్వరంబుల హారసంతతియనంగ. 152

గీ. ఘనతగలచూతఖర్జూర కదళులునుతి, జంబువును దాడిమంబు ద్రాక్షయునుబొన్న
తామెసప్తస్వరంబుల ధామములను, టంచుఁదెల్పంగననఫలియించెనపుడు. 153

గీ. రాలఁగరఁగించుగాంధర్వ రాగమెన్న, జంగమంబులకానంద సంపదతగి
మనసుకరఁగుటయాశ్చర్య మనఁగవలెనె. చెలియలాడలెఱుఁగగమాలి[illegible]లిచిరటనె.

గీ. గోపికాజనబృందంబుఁ గూడిబీబి, తవసహస్రసఖీమణుల్తాను మ్రొక్కి
మోహపరవశగతిగల యూహఁదెల్ప, భక్తవత్సలుఁడిట్లను భావమరయ. 155

క. సంగీతలోలులారా, యంగీకారంబుఁగనువె యటుగేస్తులకీ
యంగజకేళివినోదము, భంగంబగుసాధ్వీచరిత భావముఁదలపన్. 156

వ. అని శ్రీకృష్ణుండనుడు వనితామణులెల్ల రిట్లనిరి. 157

క. పతులకుసతులకుఁ బతివై, సతతమునవవిధములైన సంబంధములం
బతివగుటనాతనంబే, వితమరయఁబతివ్రతాత్వ విహితమెయిదియహా. 158

క. క్రీఁగంటిచూఁపుగలవార, భోగార్థులఁబ్రోవుమీఁదఁ బూఁబోఁడిరిండ్ల
స్వేగంబె కేళికాసుఖ, భాగుండవుగమ్ము కామి బ్రదుకుటసున్నా. 159

వ. అని విన్నవించినంతనె కృపాయత్తచిత్తుండయి. 160

గీ. నాయకీజాతులరసియానాయకుండు, జాతికనుగుణబంధముల్జతపఱచియుఁ
గళలనాటుచుఁదమిరేప గళరవంబు, లందముగఁగల్గుకేళికా నందమొదవె. 161

క. అందఱికందఱుతానై, సుందరలతకుంజములను జోద్యంబొప్పం
బొందుగభోగానందము, నొందఁగసంపూర్తిచేసె నొకపౌవేళన్. 162

గీ. ఇట్టులారేయిగ్రీడించి యిరవులకును, జేరినిజవర్తనంబునఁ జేడెలుండి
యప్పుగోగణజాలంబునరయుజూడఁ, గానసంబున వ్రేపల్లెఁగాంచిరంత 163

గీ. వత్సరంబునకొకసారివనవిహార, మందుఁజెలఁగంగ నొచట్టివిందులమర
నీకరణిమోహపరవశులై కడపిరి, పెక్కుహాయనములనాడ నొక్కనాఁడు. 164

క. జలరాసక్రీడలనొగిఁ, బలుతెఱఁగుల గోపికలనుభావములలరం
జెలఁగుచునలకేళివిధి, న్నెలఁతలుగనుచుండనేగ నివ్వెఱగందన్. 165

త. మంతనముసల్పువేళను, వింతగభంగించెనంచు వెదకుచుఁజనిరా
యంతర్హితత్వమెంతయుఁ, జింతింపుచుదచ్చికడల శ్రీహరియనుచున్. 166

వ. అట్టియెడఁబూర్వప్రవర్తనంబులందామనోహరు చర్యలందలంచిప్రార్థింపఁదొడం
గిరెట్టులనిన. 167

సీ. శ్రీమచ్ఛరచ్చంద్రకౌముదీద్యుతిమీఱయమునానదీ తీరమందెసంగె
గంధర్వవరనుతగానంబు మురళినిగదియించి తౌరమోదదమహాత్మ
సారిసస్సరిగమసారిసస్సనిపమ సరిమపాసరిసపాస్సరియనంగ
అలగోపికలవీనులలరంగనీ గానసుధఁగ్రోలికొంకకచారవఁగనిరి.

తే-గీ. తరితకుందరితాంతరిత ఝణుఝణత, తఝణఝుంతరి ఝకిణతతకిటధిమిత
ధీంకుధీంకృతకిటతక ఝూంకృతంబు, కుదురుబహుశబ్దజాలంబు గుప్పితౌర. 168

గీ. చింతలన్నియుఁబెడబాయు చిత్తములను, జిత్తజుమిటారులెల్ల నీ చెంతఁజేర
భ్రాంతమతులైనవారికిఁ బ్రాపవైతి, వేణుగానవిలోల మేల్జాణభళిర 169

సీ. కంకణకింకిణీఘననాదములు మ్రోయకిణకిణాంధణధణాం ఝణుఝణతయనఁగ
మవ్వఁపుఁగటిసూత్ర మంజురవముదోపతకతకతక ఝణుతకిటయనఁగ
పచ్చలవజ్రాలపతకాలకాంతులు చకచకనిగనిగచక్కనెసఁగ
నవరత్నమణిమయ నవ్యభూషణములుతళతళ మెఱపెడు తళుకులొసఁగ.

తే-గీ. గోపగోపీగణంబులు కూర్మిఁ జెలఁగఁ, గ్రీడలొనరించు నీహాయల్పాడఁదరమె
మానవాకృతిఁ గైకొన్న మాహ్వాదిశ, వేణుగానవిలోలమేల్జాణభళిర. 170

వ. అనియిట్లువర్ణించుచు నమ్మాయాగోపికలంగలిసి బీబీపరిచారికా సహస్రగోపికాగ
ణంబును వెదకుచుండి. 171

క. చెలికత్తియలావేగురు, నలుదిక్కుల వెదకి వెదకి నాథుఁగనకయే
బలుదూరమరిగియరయఁగఁ, గలదందొకయాశ్రమంబు కనరమ్యంబై. 172

గీ. జాతివైరంబెలేదిడజంతుకోటి, కేమిచిత్రంబొకంటికే యింతులార
పర్ణశాలలమౌనీంద్ర పరిజనముల, వేదశాస్త్రార్థఘోషచే వీనులలరు. 173

గీ. సకలఋతువులసుమముల వికసనమదె, అమృతతుల్యంబుకా సారమందుజలము
అల్లచంపకపాటలహల్లకములు, మల్లెకేతకులానిన మారుతమిదె. 174

వ. అనికొనుచుంగొన్ని యడుగులుముందిడుడు. 175

గీ. చంద్రకాంతశిలామయ చారుగిరియు, నింద్రనీలసుసోపానమెసఁగఁగాంచి
చంద్రనిభముఖులందఱా చందమరయ, డాయనరిగియు మెల్లనా చాయనిలువ. 176

గీ. కనకమునుమించు కాంతిచేఁ గళలఁదేరు, నట్టిశిష్యసహస్రంబున మరనడుమ
మెఱపుతీవియచందాన మేనుమెఱయు, తాపసోత్తముఁ గాంచిరి తరుణులపుడు.

గీ. అందునిల్వఁగ నానంద మధికమగుట, వందనంబులుసల్పిరి వానికపుడు
దీవనలొసంగె సౌభాగ్యదీప్తులమర, గోపికావేషధారులఁ గూర్మినరసి. 178

వ. అలమహాత్ముండగుము నిశేఖరుండిట్లనియె. 179

ఉ. మేమువరప్రసాదమున మేరుగిరీంద్ర సమీపమందునా
సోమగిరిన్వసింపగురు శోభితమానసస్పృష్టిచేతనీ
భూమినినుద్భవించితిమి భూసురవర్యులమమ్ముఁ గూడమీ
స్వామికృపాకటాక్షుల వసంయుతయోగులఁగా నెఱుంగుఁడీ. 180

క. యోగముచెడభూసురులై, భోగాధ్యక్షతనునొంద భూపతులగుచు
న్నాగముభోగముగతిగా, యోగముమదిఁదలఁప కుఁదురుర్వినివారల్. 181

సీ. మంత్రయోగంబుచేమారుత సంచారదేహమర్మంబులు దెలియవచ్చు
లయముచేఁదనలోనిలలిత ప్రణవనాదసూత్రంబు మదినూనిచొక్కవచ్చు
హఠముచేజర మనశ్చరములు భేదించి కాయంబుసిద్ధి నిగానవచ్చు
సాంఖ్యయోగంబుచే సకలేంద్రియవ్యాప్తులరయుచుఁ దన్నుఁదానెఱుఁగవచ్చు.

తే-గీ. తారకముచేతఁదనువులోఁ దానువెల్గు. చున్నరీతినిగనవచ్చును రుతరముగ
రాజయోగంబుచేఁ బరబ్రహ్మమందుఁ, బొందియుండంగవచ్చును బూర్ణుఁడగుచు.

సీ. హఠయోగమెట్లనయమనియమాసనములును ప్రాణాయామమును మొదలగు
యోగసాధనములనొగిని కుంభకముద్రసాధనాన్వితమగు సరణియోగ
మనుననిగనద్వాదశాబ్దంబులందునె సిద్ధిసంభవమగు సిద్ధరసుతులకు
నందునముఖ్యంబయందును దర్శనముద్రయాంచర యంగమోదకరము.

తే-గీ. మంత్రమననంబు స్మరణయుమదినిగూర్చి, రేచకంబుకుంభకముల రీతిమెలఁపి
ధ్యానధారణసల్పనౌఁ దత్త్వసిద్ధి, జపమొనర్పంగనిర్మల జ్ఞానియునగు. 183

వ. ఇట్లుద్వాదశాబ్దపరిమిత నిష్ఠకుఁగడఁగునెడం బ్రథమాబ్దంబునరుజాహరణ ప్రాప్తి యుద్వితీయంబునఁ గవితాధోరణికలుగుటయుఁ దృతీయంబున విషయాసక్తి తొలగుటయుం జతుర్థహాయనంబు నక్షుత్పిపాసభ్రాంతిని గెలుచునేర్పును బంచమంబునవాక్సిద్ధిఁ బడయుటయును షష్ఠంబున ఖడ్గాద్యాయుధ సమితిచే నభేద్యుండగుపటిమఁగనుటయు సప్తమవత్సరంబున జగతినంటకనిల్చు తెఱంగెఱుకపడుటయునష్టమంబున నణిమామహిమాద్యష్టైశ్వర్య సంసిద్ధిఁబడయుటయు నవమంబుననాకాశగమన సామర్థ్యంబులభించుటయు దశమసంవత్సరంబున మనోవేగంబొదవుటయు నేకాదశంబున విశ్వంబెల్లవశపడుటయు ద్వాదశంబునసాక్షాదీశుండుతానగుటయు నెరుపమునిదియొతత్త్వసిద్ధిక్రమంబు ఇదిసామాన్యులకుదుర్ఘటంబుపూర్వకృతసుకృతవిశేషంబునఁగానియోగంబలవడదు ఇదియెమావివరంబుగదా.

క. మామకశుభదాశీస్సున, భూమండలవిభుఁడుమీకుఁ బోలినవిభుఁడౌ
సామర్థ్యమొనరునమ్ముఁడు, వేమోదముచిక్కనిలుఁడు విమలాత్మకులై. 185

వ. అనియాశీర్వదించి వారిన్నిలిపికొని. 186

గీ. విందుగావించిరాపూట వివరమొప్పఁగ, మోతిలాడులుకేసరీ భాతుఫేణి
దూదుఫేడాలుబర్ఫియు స్వాదుఫలము, లెన్నియోకూర్పభుజియించి రేపుమీఱ.

క. చందనతాంబూలాదుల, సుందరులానందమంది శోభాయుతులై
సందర్శించిమహాత్ముని, వందనమిడియిట్టులనిరి వారలు వేడ్కన్. 188

క. కడుదవ్వియాశ్రమమీ, కడకెట్లుగురాకమగుడ గారుణ్యనిధీ
అడియాసఁగొల్చుకార్యమె, అడియేన్దాసులమొసంగు మాజ్ఞమహాత్మా. 189

గీ. అనివచించుచెలుల నాశీర్వదింపుచు, దవ్వటంచుమీరు తలఁపవలదు
ఓషధిగొనుడిదియె యుక్తవేళకుమిమ్ము, నిచటఁదెచ్చినిల్పు నింపుమీఱ. 190

క. సంకల్పమాత్రముననే, సంకేతస్థలమునందు జక్కఁగనిడెదు
న్నంకితమతినుండకుఁడీ, సంకల్పించితినిమున్నె సమకూర్పింతున్. 191

క. మీమీజీవితకాలము, కామితభూస్వర్గభోగ ఘటనగలుగఁగా
నీమముఁదప్పక భక్తిని, స్వామిన్నాంచారిఁగొల్వఁ జనెదరరుగుఁడీ. 192

వ. ఇంకనిమ్మదిఁ గలుగనున్న భవిష్యద్వృత్తం బెట్టిదో యనంగ. 193

క. దర్గామహాత్మ్యమెన్నఁగ, మర్జామస్తాను మేటి షాహిన్షాహా
మిర్జాఖుదాఫరస్తే దార్, దర్గాఖాన్వరుఁడతండె తాఖత్ దారా. 194

క. తనువులుసహస్రసంఖ్యగ, ననువుగఁదాదాల్చి మిమ్ము నబలల నెల్ల
న్వినుతానందశుభమునిడు, ననవిల్తుని కేళిఁ దేల్చు నవ్యప్రతిభన్. 195

వ. అనుచు వారిభావికాల వివరణంబుం దెలిపియు. 196

గీ. పాదలేపనరసమొప్ప బరిణానొసంగి, వలయువేళలఁబదముల నలఁదికొనిన
దలఁచుస్థానముఁజేరఁగ దరమగునిది, భద్రముగనుంచుకొనుఁడన భాగ్యమనిరి.197

ఆ. ఆజ్ఞనొసఁగుఁడంచు నంజలు లొనరించి, బహువిధములనుతులఁ బరగసల్పి
యానవడసికదలి యందందు విభునిని, వెదకనేగిరంతఁ గదిసివారు. 198

గీ. వనములెల్లను వెదకియు వారిజాక్షు, యలసిసొలసినవారమో యాత్మచోర
కాముకులమమ్ముఁబ్రోవుమీ కరుణతోడ. నంచుఁబ్రార్థింపఁదొడఁగిరందరయలేక.

గీ. కఠినమెల్లఁగుచయుగంబులఁగదియించి, మృదువుపదములందు మిగులమెలఁపె
సృష్టికర్తతెలివిచేటొనగూర్చెనే, యిష్టవిభుని వెదక నేగలేమి 200

గీ. రాయిరప్పలనకహోయిగావనముల, సఖుని వెదకుటకునె సాహసించి
యెంతదవ్వైననెలమితో నడతమఁ టన్నఁజింతపాడమె యలసటఁగన. 201

క. తబ్బిబ్బులనుచుఁ దరుణుని, యబ్బుర పుంజూపుఁదలఁచి యాయాసముగా
నిబ్బరము సెడిరి వెదకఁగ, బిబ్బోకవతుల్సహస్ర బిసరుహనేత్రల్. 202

వ. అంతనన్వేషణయత్నంబుడుగ నగుడునన్యచింతపాడమినవారెల్ల నొండొరువులతో
నిట్టులనిరి, 203

క. లీలామానుషచర్యలు, హేలావతులారమనకు హెచ్చుగఁజూపెం
గాలావధిమఱచితిమిఁక, నేలీలన్బొంకనగునొ యేలాగగునో. 204

క. ఏమనిబొంకఁగనగునో, ఏమిషఁగల్పింపఁదగునొ యేగిప్రభునితో
సామింగూడినకాలము, సామాన్యమెయెన్ని యేండ్లు జరిగెనెకట్టా. 205

వ. అనవిని బీబీనాంచారంబ యిట్టులననియె. 306

గీ. శంకమనకేలసాహస చర్యనూని, భీతిఁజెందుటనేమగు చేలలార
సింగమండయ్యెఁగుంజర శ్రేణిలెక్క?, గోపశేఖరుభరణను గొదవగలదె. 207

గీ. వీలుగలిగినచోఁగోట విడుచుఁగాక, వీలుగామిని మేల్కోట విడుపుఁగాక
కలవరింపక చూడరే కాంతుజాడ, నిరుపమాకారుఁగానరె నెమ్మితోడ. 208

క. ఈరీతి బెగడుఁ జెందిన, నాపలుముల్లంబులరసి నాథుఁడు మఱలం
గారుణ్యకటాక్షంబున, నారామల తానికుంజమందు వెలసియుఁగన్. 209

క. బంగాళరాగసారణి, శృంగారవతుల్వినంగఁ జెలఁగుచుఁ బాడం
బొంగారెగబ్బిగుబ్బలు, బంగరుచేలముల మేటి ప్రభుఁగని గబలల్. 210

క. డాయంజని జోతాములు, కాయంబులు పుల్కరింపఁ గానొనరుచుచుం
బాయంజన నేమమ్మల, మీయండ నెనమ్మి యిటకు మేమొగి రాఁగాన్. 211

వ. అనుపల్కు విని యున్నవని వాఁడు వోలెఁ బ్రియుండిట్లనియె. 212

గీ. వనవిహారము మిక్కిలి వనటఁ గూర్చె, పూలనిరసించునా ప్రియురాలి సొగసు
అంతలో యాదిరాఁగ నావంతవాసె, నమ్మ యీజాడ వెదకఁగ మిమ్ముఁ గంటి. 213

గీ. అనవెబీబియు ఖుష్కీషు లాచరించె, మోహనాకారరాధికా గేహవాస
మాకుఁగల కోర్కి తీర్చితి మహితయనుచుఁ, జెలులు జోహారువులు సేయఁ గలిగినంత.

గీ. చెలియ నంకస్థలంబునఁ జేర్చి నిమిరి, తత్క్షణంబునఁ బుష్పకాంతరమునఁ దగి
వేగగనవీధి నేగుచో వింతయేమొ, సౌధభాగంబు కాన్పించె సఖులకపుడె. 215

గీ. వేగుజామున సౌధాగ్రమాగతిఁ గని, బీబితో డిగ్గి రంటట భేషటనుచు
మేలుకొల్పు నగారాల లీలలొప్పె, ముదితలకు మాయ క్రమ్ముడు మదకలఁగఁగ. 216

గీ. వ్యవధి చందంబు దలఁచిన వారు లేరు, మాయదేవుని మహిమంబు మదిని మెచ్చి
చెలులు వేగురు వెఱగందు చింతలుడిగి, కాల్యకృత్యంబు లొనరింపఁ గడఁగిరపుడు.

క. శ్రీరుక్మిణీశ కేశవ, ధారాధర నీలదేహ తామరసాక్షా
కారుణ్యాబ్ధి త్రిజగ, ద్భారవహా గరుడవాహ పాండవపక్షా. 218

పంచచామరము.

సురేంద్రరక్షకా మహాత్మ సూర్య చంద్రలోచనా
సురారినాయకాంధకారసూర్య పాపమోచనా
విరాజమాన వేదవేద్య విశ్వవిశ్వనాయకా
పురారిసన్నుతాచ్ఛకీర్తి భుక్తిముక్తిదాయకా. 219

గద్యం. ఇది శ్రీహేమపాలస గోత్రకామిసెట్టివంశపవిత్ర శ్రీవేంకట
దాసపుత్ర పేరమదొరాఖ్యసుకవిమిత్ర
ప్రణీతంబయిన యాదవాద్రీశో
పాఖ్యానంబునందు
ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము.

క. శ్రీవేదాంతవిహారా, దేవావనదనుజహరణ త్రిభువననేతా
పావనసురమునిజనసం, భావన శ్రీవేణుగోప బాలసుచేలా.

వ. అవధరింపుమా వలికథా వివరణం బెట్టులనన్న, 2

గీ. ఇట్టిమాయామహిమముల నెన్నియేని, బ్రతిదినంబును జూపుచుఁ బరమమోద
భరితులంజేయుచాబీబిఁ బరిజనముల, స్వర్గసుఖమేలతమకన్న సరణిమనుప. 3

క. అట్టులదినములు జరిగినఁ, గట్టడిగలపనియదెప్డుగాదనుచింకం
గుట్టుడిపిరట్టొనర్చియుఁ, బట్టునవేనుద్వహింపఁబాదుషసుతతాన్. 4

గీ. దాదిఁజూచినన్నుఁదలఁపవ దేమకో, బొమ్మరేపాసఁగుదు లెమ్మటంచుఁ
గాలమెల్లజరిపి కడుమోసపుచ్చితి, ప్రాణహానియగులె ఫలమటనియె. 5

గీ. పరిణయార్థమింకఁ బరికింపఁ దగుఁగాన, బొమ్మఁదెచ్చుమాట బొంకెయైన
బితనటరయనేగి భేషనఁ దెల్పుము, యతికిరాయభార మతులితమని. 6

గీ. ఓయమ్మదాదివినఁగదె, మాయయ్యసమీపమునకు మసలకచనినీ
వాయధినాథునితోనను, మోయయ్యయు పేకుయింక నొప్పవటంచున్. 7

గీ. బొమ్మబొమ్మగాదు పూర్ణావతారస, ద్వైభవమూపమనుము విమలముగను
యౌవనాంకురముననాబీబి యంకస్థ, మాన్యచరితుఁడయ్యె మానదనుము. 8

గీ. మంతనంబెల్లనీతోడ మనవిచేసి, యుంటిఁగావునసందిగ్ధ ముడుగునటులఁ
బలుకఁగదవమ్మగాంధర్వ పరిణయమును, దెల్పఁగదవమ్మసర్వంబుఁ దెల్లమగును.

క. యతిపతికిరాయభారం, బతివినయంబలరఁబంపనగుఁ దగవనిమా
పితకెఱిగింపుముప్రౌఢిమ, నితిహాసాదులనుగూర్చి యెలమిదలిర్పన్. 10

గీ. ఆత్మశక్తియుఁ బరశక్తియరసిపిదపఁ, బంతమొనరింపమేలండ్రు పరమబుధులు
ఎదుటయతియాటబలిమి మేలొందవదనుము, హస్తిమశకాంతరం బగునరయవారఁ.

గీ. యతులుగేస్తులపైఁ గోపమందిరేనిఁ, జిత్తవిభ్రాంతిగా శాపమిత్తురకట
కానబలవంతమింతయుఁ గాదునెరప, రాయభారమవియ్యం పురాణఁగూర్చ.12

క. చెప్పితిఁగొన్నితెఱంగులు, సెప్పెడిదేమెల్లమున్నె చెప్పితిఁగాదే
చెప్పినయంతయుఁగన్నులఁ, గప్పినయట్లెల్లమీరుఁ గాంచితిరిగదా. 13

క. మున్నేనన్నన్విన్నది, యెన్నికగామీరలెల్ల నేర్పడిమున్నె
న్నిన్ననుగన్నదియంతయు, వన్నియగాఁగూర్చిచెప్ప వసుధేశునకున్. 14

క. తనకేసుతుడైనప్పుడే, యనువగు నాకోర్కెలెల్ల నమరించికొనఁగా
నోనగూడుజన్మమెత్తితి, ననికొందరిదైననె యననగుననుమిసఖీ. 15

గీ. మాటదక్కించికొనుపనిమాత్రమెయను, మన్నియునుమున్నె సమకూరియున్న దనుము
వేయియేటికి వివరంబువిన్నవించి, తానుపేక్షింపఁబనియెట్లొ మానదనుము. 16

క. నాదుహృదీశుండరయఁగ, శ్రీదయితుండతని చెంతఁజేరిననాకు
నోమ్రదముమున్నె కలదను, తాఁదెలిసియొనర్పఁ బెండ్లిదారియిదనుమీ. 17

చ. అనుచునానేకభంగుల దయారసముప్పతిలంగ ముందుగా
ననికనిదానఁగార్య ఫలమయ్యెడు నట్టులనైననాగుచుం
గనఁగనదట్లుకానియెడఁ గట్టకడన్వివరించినట్లుగా
ననియొనుతేమిచేసియొకొహా యిఁగఁ బెండ్లియొనర్పుమీచెలీ, 18

క. నీకంటె నేనునేర్తునె, నాకన్నియు నేర్పినట్టి నవలలమిన్నా
నాకైయేదెట్లొనరిచి, యో కార్యముసక్కఁజేసి యొప్పింపఁగదే. 1

క. వలసినయెడనీవునుజను, మలయతిపతిసమ్ముఖమ్మునందుఁదగినచో
బలముననతనికిఁబ్రీతియె, వెలయంగానాథుఁగూర్చ వివరింపుసఖీ. 2

గీ. యతివరేణ్యునితో జోతయనఁగదమ్మ, బీబిఖుర్మెషులనిచెప్పి ప్రియమువిూఱఁ
బతినిదయసేయుమని తెల్పుప్రభునితోడఁ బంతమొనరింపవలదంచుఁ బలుకవమ్మ

వ. అనుచునిట్లు బహుప్రకారంబులవినయసంభ్రమంబులు పెనంగొనబీబినాంచారాం
పలుకుటయుదాదివిని యమ్మత్తకాశినిచిత్తంబునఁగలతత్తరంబెఱింగి యొత్తెఱంగు
నైనంబనింజొత్తమనియుఁ దత్తదనుకూలవిధంబుల వర్తించి కార్యనిర్వాహణంబ
నర్తమనియునిశ్చయించి తగునంతనమ్మకం బగునటులనగు మొగంబొనరియమ
నిట్లనియె. 2

క. నీవచనరచనసూక్తుల, భావంబలరంగనిపుడె పాదుషతోడ
న్నావచనశక్తికొలఁదిని దావకనాయకునిగూర్పఁ దలబొనగూర్తుఁగా. 2

క. వేగమె పెండిలియత్నము, బాగుగనొనరించుదానఁ బాదుషతోనీ
లాగెల్లఁజెప్పియేనే, యోగీంద్రునకెఱుకపఱచి యొప్పింతుఁజుమీ. 2

వ. అనిపల్కి పచ్చవిల్తు శరంబువోలునమ్మచ్చకంటి నెచ్చరించితత్క్షణంబునఁ దన్మం
రంబు వెలువడియమ్మేటి పాదుషాకొలువు కూటంబునకుఁ బ్రక్కద్వారంబున
బ్రవేశించునంత హర్కారధిపతింగని. 2

క. హాజరత్ పాచ్ఛాఆదాబ్, బజనాబ్ సఆదతొప్కు బందెగికహ్తో
బుజురుగ్ దాదిమిలాఖత్, కెజికర్నె ఆయికాహైు కెంకినమాలూం. 2

వ. అని దాది హాజరైన విధంబుఁ దెలిపి 'యాహిలాహిఉమద్దౌలజ్జియాదే' యనుచుం బరాకుమాన్య హెచ్చరింపుడు నా మహీస్థల మహేంద్రుండగు మహమ్మదీయేంద్రుండు దృక్ప్రసారమాత్రంబున దర్శనావకాశ సూచకంబు దెలుపుడు హర్కారెజుకపఱప నావృద్ధ దాదిని సమ్ముఖంబునకుఁ జేరనరిగి సముచిత ప్రకారంబులఁ బ్రణామసంస్కారంబు లాచరించియు. 27

క. బందెగితక్సీరొఖుదా, వందాప్కెమెహర్చహ్నా వాలీజేటీ
శాందీహజూర్మెలాకత్, హుందాదారీహుమర్జ్కుహుకుమ్‌దిలానా. 28

వ. అనుచు విన్నపంబున కవకాశంబొనర్చికొనియు నిట్లనియె. 29

గీ. శల్యపిళ్ళబొమ్మ చనినదిమొదలుగ, నింకబొమ్మలెట్టి వేర్పఱచిన
బిడ్డకుందుచుండె భీతిచేనీవార్త, మీకుఁదెల్పనైతి మేటిఱేఁడ. 30

క. ఏమెన్నియొవిధములబహు, శామోదకరార్థములను హాయిగనెఱప
న్నోమటుత్రిప్పుచునుందును, సామీప్యమునకును రాదె సరసములాడన్. 31

గీ. నాటఁగోలెనెఱుఁగ దాటలుఁబాటలు, లీలవిషయమెద్దిలేదుసుమ్మి
బొమ్మబొమ్మయనెడు నమ్మాటయేతక్క, నెంతవింతయైనసుంతకనదె, 32

గీ. అన్నపానంబులెఱుఁగక యడలుచుండి, పాన్పుదిగకున్నదొడలెల్ల బడలిచెడియె
బొమ్మమాత్రమ్మునకె యింతపుట్టునెయని, వివరమెఱుఁగఁగఁదెలిసెను వింతనిజము.

క. ప్రోషితభర్తృకచందము, వేషమున నెఱింగియుడుగ వివరము తెలిసె
న్భాషణలేటికిఁద్రిజగ, త్తోషకుఁడాబొమ్మయయ్యెఁ బురుషుఁడతివకున్. 34

గీ. విడువకడుగఁగ నీబిడ్డవ్రీడతోడఁ, దెలుపలేనోసిచెలినీవ తెలిసికొనవె
పరిణయంబాయెగాంధర్వఫణితిననియె, దాపురంబేలనింకనో భూపతీంద్ర. 35

క. మాయలమారిమహాత్ముఁడు, నీయింటంజేరినపుడె నిజభామనుశ్రీ
నోయయ్యనీదుసుతగాఁ, జేయించెను గాననతఁడె చేపట్టఁదగున్. 36

గీ. ఎన్నినాళ్ళనుండియో మెల్లఁగనలేదు, బొమ్మమాత్రముగనె సమ్మతిఁదగె
సర్వనాయకుండు నిర్వికారుండునీ, సుతకుఁబతిగమెఱసెనతులితుఁడయి. 37

చ. అనవినిపాదుషాయని యెనచ్చెరువొఁగదెనీదుమాటయే
వినినదికాదుమీనులకు వింతగఁదోఁచెడునేనువిన్ననా
తనయకుబొమ్మనాథుఁడయి దర్శనమిచ్చెనెయట్టులుండునో
కనితిపెబిడ్డతోట్రుపడఁగాదన నేరకవచ్చియుందువే. 38

క. అనఁగావినిమహానీయా, చనునాయింకెట్టి పల్కుచనెబొమ్మలన
న్వినియుండివింతపడుచును, జననేర్చిబొమ్మపనులు సమకూర్చనొకో. 39

చ. త్వరపడియేనువత్తునొకొ దర్శనమాత్రమె కాదుపాదుషా
పరమసుఖంబులందితిమి ప్రార్థనమాతనిఁజేసియయ్యనీ
వరసుతనిచ్చఁగోల్చి తగువారలఘాటను విష్ణులోకమే
యిగవనునమ్మకంబాదవె నేటికిమాటలు మేటిభూవరా. 40

వ. అని మొదలిడి బీబికొప్పినతా ప్రోద్రేకంబును దామొనర్చినశైత్యోపచార ప్రకర
ణంబును ననంతరకథావిధానంబు నెఱుకపఱపవెఱఁగంది యొరయుండమరల దాది
యిట్లనియె. 41

గీ. బొమ్మగానెంచవలవదు భువనశరణు, మేలుకోటవిభుండగు మేటిప్రభుఁడు
యాదవాద్రీశుఁడహహానీ కల్లుఁడయ్యెఁ, బురుడునీకేఁడులోకాన భూవరేణ్య 42

క. జేటీకేసాదీకూ, ఖేటీయతినాథ్కాకర్కె ఫీర్సవ్ధిలీదే
నాకీక్ ఫక్లీకర్నా, ఝూటూబిల్కుల్నహీజి ఛుప్నహిరహ్నా. 43

గీ. దాదిసారాంశములువల్కఁ దావినియును, సందియమువాసినిశ్చయ మందినదిని
బ్రతివిధానంబులేదని పాదుషాయు, దేవమానవసంయోగ భావమరయ. 44

వ. పురాతనపుణ్యకథలను దలంచి పరాత్పరువిలాస విశేషంబులనెంచినరనాగుల నుర
నేతలు వరియించిన చరితంబులు స్మరియించి పరిణయంబొనర్ప నిశ్చయించి. 45

గీ. రాయబారంబుఁబంపెను రయముతోడ, శల్వపిల్లకుబీబి నాంచారునకును
బరిణయంబగుననియెడు పత్రికనిడి, పాదుషాయప్పుడాయతిపతికి వేడ్క. 46

క. అందులకాయతిమోదం, బందుటయేకగ్లైద్విజగ దధినాయకుఁడౌ
మందరధరుఁడాతినిహ్వ, న్మందిరమునసుంటకలుగ మఱొకండగునే. 47

గీ. కానరామానుజాచార్య ఘనుఁడుమ్లేచ్ఛ, విభునియత్నాహమొదవించు వేడ్కనొక్క
కమ్మవ్రాయించెవిబుధేంద్ర సమ్మతముగు, నట్టిశుభలేఖయదియయ్యె నదెవనంగ.

సీ. శ్రీమన్మహారాజ శేఖరసేవిత శక్రోపమానస చ్చక్రవర్తి
శ్రీమద్రమానాధ సేవకోత్తంసుండు దీవించివ్రాయించు దివ్యలేఖ
మిమ్ముమున్దర్శించి మేముకైకొన్నట్టి ముదలకుఁబనులెల్లఁ గుదురువడిన
సెలవింకఁగైకొని సెలవునకేగక యోగియుండినకార్య మరయనిదియె

తే-గీ. ముందుమేమడుగంగాను సందియంబు, నందియుండినమాదేవుఁ డతఁడమిమ్మ
మాకడకుఁబంచెఁగార్యంబు మాకెఱుకయె, యీశునకుఁబ్రీతికరమగు నింతనిజము.

చ. సకలముమేమెఱుంగుదుము సామికిబీబికి సఖ్యమాటమీ
యకలుషపుత్రిశ్రీరమణి యంశభువింబ్రభవింపగొటన

మ్మకముగఁ బెండ్లికార్యమున మాకును మీకును వియ్యమౌటసా
త్వికముగమాపనుల్జరుగ దేవుఁడుమాయెడ నుంటపామసా 50

క. మీతోడవియ్యమందుట, చేతఃప్రియమగుసుగాని చెల్లవనంగా
మాతగమెమాయధీశుఁడు, ప్రీతుండై పిడకుండె బీబిసులేమాణ్. 51

క. కావునఁదగుసుముహూర్తం, బీవనిరూపించివార్తయు నేర్పాటౌదవ
న్దేవాధిపతియు నేమును, రావీలగువిన్నపమిదె రాష్ట్రాధీశా. 52

వ. అనియిట్లు శుభలేఖపనుపఁ బనుటయు నమ్మహమ్మదీయప్రభుండచ్చెరువందియుండ
లు నెఱింగియున్న విషయంబతాను రాజత్వోన్మాదంబున నెఱుంగనైతిఁగదా
యంచు విన్నవోయియింకనైన జాగొనర్పకయునన్యాలోచనా లస్యంబుకానీక
యుంబనివడుడమని పూనిసత్వరంబుగ దైవజ్ఞులరావించి సుముహూర్తంబు స్థిర
పఱపించి ప్రధానిశేఖరాదులనెల్లరను ద్వాహకార్యనిర్వాహకులుగ వారివారిక
గుపనులనియోగించి ఢిల్లీపురం బెల్లంగొల్లయగు నుల్లాసంబునరంజిల్లు నటులనలం
కరింపించిసర్వం బాయిత్తపఱుటయెఱింగి యింకవధూవరులఁ బెండ్లికుమార్తెం
బెండ్లికుమారుంజేయించుట యయవశిష్టంబనువిషయం బాసన్నముకాఁగ. 53

క. శ్రీరమహితదేవవిహితా, శ్రీయద్రామానుజార్య శేఖరఆదా
బామేలుకోటనాథుఁడు, మాముద్దులపట్టినేల మనవిసలుపుమీ. 54

క. ఈపగునుశుభముహూర్తము, మీపతిఁబెండ్లికొమరునిఁగ మీరటఁజేయ
న్నాపట్టిఁబెండ్లికొమరిత, యైపరగంజేయువాఁడ నానతియీరే. 55

క. అనిలగ్నపత్రికనపుడు, వినయంబునవ్రాయఁజేసి విబుధావళిచేఁ
బనుపఁగనాయతినాథుఁడు, ఘనమోదంబందె యద్దికనుఁగొనియంతణ్. 56

గీ. కార్యమునకును సమ్మతికలదటంచుఁ, దెలుపుశుభలేఖలగ్న పత్రికయనంగ
దీటుఁగాబుచ్చెయతియును మేటికాన, బలఁగముకొలంతె జగదీశుబలమునుదగు.

వ. ఇట్లులగ్నపత్రిక పనిచియాత్రిదండీంద్రుండు బహువిలాసవిశేషంబులతో యాద
వాద్రీశుధ్యానావాహనాది సంస్కారంబులనవ్విగ్రహంబునందారోపించియథా
విధిగాసర్వదైవోపచార రాజోపచారంబులు నడపిబంగరుపుట్టంబులును బట్టుదట్టీ
యుంగట్టిబహువిధ రత్నాభరణభూషితుంజేసి సముత్సాహసంపన్నుంగా నొనర్చి
కొనియుండనటనగరునం బాదుషాయాజ్ఞానుసారంబుగ. 58

సీ. చంపకతైలంబు నింపుగాఁదెప్పించి ముక్కాలిపీటపై ముదితనునిచి
బలువిలాసంబులఁజెలికత్తియలు తీవిఁదలయంటిపన్నీట జలకమార్చి
స్వర్ణాంబరంబులు సకలభూషణములు మెఱుఁగులీనెడునట్లు మేనఁదొడిగి
పెదపేరటాండ్రందఱ దనదియనిపిల్వఁబడఁదగు పాటలువాడనొకట.

తే-గీ. పసపునలుఁగిదిమున్నుగా బహువిధముల, లాంఛనంబులుజరిపి ఖులాసనున్న
బీబినాంచారినప్పుడు ప్రీతితోడఁ, బెండ్లికొమరితఁజేసిరి బెలుకువీడ. 59

క. అనాడట్టులజరుగుట, తానెఱిఁగిదివాకరుండు తద్విషయంబుం
దానాకంబునఁదెలుపఁగ, బోనుండఁనటన్నయట్లు ప్రొద్దటుగ్రుంకెన్. 60

ఉ. దేవుని పెండ్లియంచువిని దేవతలెల్లరు డిగ్గివత్తురో
కోవివరంబెఱుంగునెడఁ గూర్మివహింతురు వారలన్నమై
నావలనీవలంగనఁగనంతటఁ దారలుపిక్కటిల్లెబ
ల్లీవిని బెండ్లివారికగు లెక్కనెయున్నతపీఠపంక్తులన్. 61

ఉ. మందులునాదుభక్తులిటు మానవనాథము ఖాళినిద్దుర
జెందుదురొక్కొపావయాట శీఘ్రము పెండిలిఁగోరుచున్నవాఁ
డిందులనేనుగాచిననె యెల్లఘటిల్లును జల్లగానటం
చిందుఁడుపైనిగాపునకు నేర్పడెనానుదయించి యొప్పుచున్. 62

క. ఆరేయిసామిరామికి, నారాట్సుకుమారికొంత యారసిమనునాఁ
డౌరూఢిగదర్శనమను, కూరిమితోఁగడపెవ గనుగుందకవేడ్కన్. 63

గీ. పనులకేర్పడియున్నారు పాటొనర్పఁ, బౌరులెల్లరునిండ్ల శోభలనుగూర్పఁ
జాలదాయెనెరేయన్నలీలవేగ, వేగుజామయ్యెఁగాలంబు వింతకాదె. 64

గీ. వేగఁబనివడలెండను వివరమునకొ, అందరినివేగలేపెడి యాత్రమునకొ (పుడు.
కూర్మిముమ్మారుకొక్కరో కోయటయనుచు, వాటముగఁబల్కెఁగాలజ్ఞకూటము

క. అంతనగారానౌబతు, సంతసమునమొదలిడంగ సాగినవద్దా
వింతఁగనివెఱఁగుపడెనే, యింతియనంబూర్వకాంత యొఱుపునుదాల్చెన్. 66

గీ. దేవదేవునిపెండ్లియంటే వెలుంగు, జగమునిండెమనంతగ జరుగవలదె
యనుచుదేవతలుంచిన .ఘనమణియొకొ, నాగగనమణియుదయాద్రి బాగుగఁదగె.

వ. అట్టియెడంగాల్యకరణీయంబులెల్లందీరిచికొన్న యతిశేఖరుండు సకలసన్నాహ
సన్నద్ధులగుబహుదేశాధీశ్వరులునుచతుర్వేదషట్ఛాస్త్రపారంగతులగు విబు
ధోత్తములును సర్వసంపత్సమృద్ధిగల భక్తజనులును లక్షోపలక్షులుగఁబరివేష్టింప
నొక్కింతతడవువేచి సమయంబునూచిచన వచ్చునని లేచి పాదుషావలననంపఁబడిన
నూత్నరత్నఖచితంబగు స్వర్ణాందోళికయందుఁ బెండ్లికొమరుని నెక్కించికొని. 68

సీ. సకలదిక్కులయందుఁ బ్రకటనపడినట్టులలప్రతి ధ్వనులచేఁదెలియఁబడఁగ
ఢంకానగారాపటహ మృదంగంబులు తాషాలు రుంజలుతబలకులును
డాబుగామ్రోగంగనౌబతుముఖవీణశ్రుతిసనాయిల తూర్యమతులముగను
అడుగడ్డునకుమ్రోగునట్టి ఫిరంగులుజగమెల్లఁదెలిసెను సాధనముగ.

తే-గీ. రంభ మొదలగు నచ్చర రమణులట్లె, వారకాంతలు మేటియౌ యొయ్యరములను
భరతనిపుణతయభినయ ప్రౌఢిమమును, దేటపఱచుచు వన్నెగా నాటలాడ. 69

గీ. బయలు వెడలియు ఢిల్లీశుపట్టణమున, లలితముగఁ జేసినట్టి యలంకరణము
నిర్వచింపఁగరానియ పూర్వమగుట, నుల్లసనమునఁ గనుచు రంజిల్లు వేడ్క. 70

క. రాజపథంబున నడచియు, రాజద్వారంబు సేరి రంజిలు వేడ్కం
దాజీములు దాఁ జేయుచు, రాజేంద్రుఁడు పాదుషాయె రహి నెదురయ్యెన్. 71

గీ. వచ్చియల్లునకును యతివర్యునకును, జోడుచేతులు నుదుటను శోభిలంగ
వంగియాదాబు లొనరించి వారిఁ గొంచు, లోని భవనంబునకుఁ గొని పోవఁ బటును. 72

చ. అకలుష వేదవేత్తలు షడంగములం బరిశీలనంబుగా
సకలరహస్యము ల్వ్యాసఘాత్రులకెప్పుడు బోధ సేయు నా
ప్రకటసుధీంద్రపంక్తియును భవ్యచరిత్రులు మౌలవీలు లో
కికులుఁగ వీంద్రులింకను ఫకీర్లు సువాసిను లొప్పియుండుటన్. 73

క. సమయోచితతంత్రంబులు, సముచితమంత్రములు సదివి సాగింపఁగాఁ
గొమరారు విగ్రహంబు, త్తమపీఠముఁ జేర్చి గప్పుడు దానికి నెదుటన్. 74

గీ. కాండపటమొక్క టడ్డము గానుబట్టి, యవల నాబీబి కూర్చుండు నటులఁ జేసి
కార్యములు సల్పనప్పట్టు కనెను ప్రీతి, నంద తెరఁగఁబడి మాచి రద్దచ్చెరువని. 75

క. బొమ్మఁట పెండ్లికుమారుం, డెమ్మాత్రదిరిఁబు త్తెఁగట్టు నెటు కేల్వట్టు
న్నెమ్మన్న లేచునెట్టులొ, గమ్మతు దేఖింగ జల్దిఖుద్దేయనుచున్.
76

గీ. మ్లేచ్ఛవర్యులు హిందువుల్లేచికనఁగ, వింతయే మొక్క బొమ్మయా వంతయైనఁ
బెరుగుతరుగులు లేకట్టె పరగుచుండి, పలుమ నెడలను నట్టిట్టు మెలఁగునదియె.

సీ. పాణిగ్రహణమను పట్టునఁ గాండమ్ము తనయంత లేచుట తరుణి కేలు
గట్టిగ నెవ్వండొ పట్టి లాగినయట్టు లొనరుట కాన్పించె జనులకపుడు
జీలకఱ్ఱగుడంబు మేలుకోటాధిపు కేలఁ బెట్టఁగ నొప్పె బాలతలను
మంగళసూత్రంబు మహనీయు చేతులఁ బెట్టఁగా బీబికిఁ గట్టఁబడియె

తే.గీ. వింతయదియేమొ పనులిట్లు వివరముగను, గానుపించు నరూపంబు గానఁబడదు
నమ్మకము చిక్కఁబని సర్వ సమ్మతముగ, దైవమహిమంబు నతి కెక్కు దారిపొడము.

ఉ. మక్కువఁ జెందియున్న యది మాననికావున నా పెకున్నదా
నిక్కపుభక్తిఁ దైవి పుల నిష్ఠ భజించు యతీంద్రమాళికిం
దక్కమ తెరుఁగందమన దర్శనమీయఁడె మాయలాఁడు మీ
టక్కరిదేవుఁడం చెటుల డాబులువల్కిన వాబులల్గినన్. 79

వ. ఇట్లు బహువిభవశోభితంబుగాఁ బాణిగ్రహణ మాత్రధారణ మహోత్సవంబు జరుగ

క. అందలి పెండ్లివారల, కందఱకును భోజనంబు లమరింపంగా
విందులకుఁ దగినయత్నము, ముందే యొనరింపఁబడియె మోక్షాలెక్కన్. 81

గీ. పలుతెఱంగులజీవుల పలలములను, బక్వమొనరించి బహువిధ భక్ష్యభోజ్య
శాకలేహ్యంబులమరిచి సన్నబియ్య, మన్నముగఁ గూర్చి యొడ్డించి యున్నతతిని. 82

క. విందులు గుడువఁగవచ్చిన, యందఱిలో యతివరేణ్యుఁ డదికనినంతం
జిందరవందరమదిగా, సందేహించెను భుజింపసహ్యముకామిన్. 83

క. హీరలు హిందువులందును, బారులు రాజులు కిరాట భతోత్తములే
చేరిరిగదయేతీరునఁ, గూరిమి భుజియింత్రోయంచుఁ గూడిరిసూడన్. 84

గీ. తురకలట్టులఁ జుట్టులఁ దొంగిచూడ, యతిశిరోమణి యుదకమత్తులుసల్లెఁ
జూచుచుండంగ నన్నియుఁ జోద్యముగను, మాఱుఁదినసైన బహుఫలవారములుగ.

క. అదికాంచి పాదుషా బహు, ముదమందినుహాత్మదేవ ముఖ్యుఁడవీవే
యుదయించితి యతిరాజుగ, విదితంబిదిసూడఁ జూడవి విన్నాణముల్. 86

గీ. అనుమఁగొని యాడిమాకిఁక నానయేమి, నాఁగన నెభాష్య కారియుఁనరవరేణ్య
మున్నుపలలమ్ముఁ గాంచితి మెన్ని యతని, గుడువవచ్చును సందేహ ముడుపుమనుచు

క. అనగనె పాదుషామహితా, యనఘాత్మా యొగ్గసైపు మట్లైనను మీ
కనువైనఫలాహారమె, యొనగూడంజేయుదు నిపుడొద్దికననుచున్. 88

సీ. ప్రీతిగా గోధూమపిష్టము శర్కరఘృతమును గపిలగోక్షీరములును
మీఁగడజున్నను మిశ్రియు కిస్మిస్మషుచారపల్కులును ఖర్జూరములును
ద్రాక్షఫలములు బాదముకాయ తేలకు లుక్కులును మపూపును గొబ్బెరయును
బహువిధకదళికాఫలములు చూతము ల్పనసలు కర్బూజ పండ్లు జేమ

తే-గీ. పండ్లు కమలాఫలంబులు బాయగలుగు, చెఱకుసీతాఫలంబులు జీడిపప్పు
తేనె మొదలగు వస్తువుల్ తెచ్చియొసఁగి, యారగింపుడు నాఫలాహారమనుచు. 89

క. అనఁగనె వానిం గొంచునిఁ, కనుకూలములైనవన్ని యాయితములుగా
నొనరించి సాపడి ప్పుడు, ఘనులా వైష్ణవులు భూమికాంతు నియింటన్. 90

గీ. అట్లు సుఖభోజనంబుల నైనవెన్క, సరసముగఁ జేసి తాంబూల చర్వణంబు
వేడుకలతోడఁ గాలంబు వెడలఁబుచ్చి, పొద్దుగ్రుంకిన సంతోష పూర్ణులగుచు.

క. ఊరేగింపను వేడ్కకు, స్వారిబయల్దేరిరతుల సన్నాహముతో
ధారుణియానినయట్టులఁ, గూరిమిలక్షలకొలంది కూడినదపుడున్. 92

క. కండోలుపటహనాదము, ఢాంఢాంమనుచుండడోలు ఢంకామ్రోత
ల్నిండుగనడుమనురింజిలు, చుండంగాఁదూర్యఘోషులట నొప్పుగమ్రోసెన్. 93

క. హిందుస్థానీమేళము, ముందుచుగర్ణాటకపువి మొగినిరుదెసల
స్పందులునడుమను బాదుష, బందుగులనుయతినిగూడి పరగఁగవెడలెన్. 94

క. పన్నీరముపుహుచల్లిరి, మిన్నందినమంచునాఁగ మేదినికిడిగ
న్వెన్నెలవలెమహతాబుల, వెన్నియొవెల్గుచునెయుండె నెచ్చటఁగన్నన్. 95

క. హవ్వాచువ్వలలోనం, బువ్వులమైఁదేజరిల్లుపొంది కవివెసం
జివ్వునలేచియుఁదప్పను, సవ్వడిచేయునవికోట్ల సంఖ్యలువెలిఁగెన్. 96

గీ. చిచ్చుబుడ్లిన్నియనియేరుఁ జెప్పలేరు, చక్రములుబొమ్మలును వేలసంఖ్యలమరు
నిమిషనిమిషమునకునాట్లు నింగికెగయు, తోరణములట్లువెల్గించి రౌరకొన్ని. 97

క. నివిటీలువేలకోలఁదులు, పవలట్టులఁగానుపించు ప్రభనవియేదో
పువులట్లుకానుపించెడి, దివిముట్టివెలుంగుదీప్తి దేదీప్యంబై. 98

గీ. ఇట్టులమరుపహర్షస్థు లెల్లపౌర, వర్గమీక్షించువేడుక వారివారి
యనుసరణఁబట్టిసౌధంబు లందునెక్కి, కాంచుచుండిరిసుకలోక్యా యంచునెంచ.

వ. ఇట్లారాత్రియందు ఢిల్లీపట్టణంబున నెల్లెడలనప్రతిమాన మహోత్సవంబు జరిపిన
గరుసేరి క్రమక్రమంబునసప్పుడప్పటికి విధాయకంబులగువి హితధర్మంబులన్నియు
జసపుచు వివాహముసంపూర్తియగుడు శ్రీమద్రామానుజాచార్యవర్యుండు మహమ్మ
దీయప్రభుశేఖరునుద్దేశించి యిట్లనియె. 100

గీ. అహహభూమీంద్రనీయట్టి మహితులుండ్రె, రూఢిరెండవరత్నాకరుండవీవు
ఎంత్రుగాంభీర్యగుణమున నింతవఱకు, హరికిమామైనవరుసయు సరిపడెఁగద. 101

క. కలిగినకొమరితఁ బెనిచియు, వలనెఱిఁగిసుతేచ్ఛఁదెలిసివరుఁ గూర్చినయ
ష్టులవడుహర్షమతులితము, తలబరువుందించికొన్న ధన్యతఁగాంచున్. 102

క. సామాన్యవిషయమందిది, యేమహినెల్లరకుఁగలుగ నీశునకెసుతా
ప్రేమాస్పదునకెకన్యను, నీమంబుగనిచ్చితీవ నిర్మలభావా. 103

క. మునునీయింటనెయుండియు, ఘనుఁడైవిలసిల్లుచుండి కాంతకుఁబ్రియుఁడై
జనవిభుతనీకొసంగిన, యనఘుండిల్లుండుకాఁగ హాయియగుఁగదా. 104

గీ. సర్వసుఖములుగలవాఁడు షావునీకుఁ, దనయయౌబీబి కొక్కటితక్కువగునె
కానియొకటఁగనిధవుఁడెవ్వఁ డౌనొయనక, యింటనుండినమహనీయుఁ డేగుపడియె.

క. సుతకింకఁగొఱఁతయుండదు, హితమెప్పుడునీకుసల్పునిహపరములకు
స్థతియూతఁడెకాదామా, కితపులకెకాఁగవిదాహునిను మిక్కిలియహా. 105

గీ. ఇంతయల్లుఁడు కుదిరె నీకిఁకఁ గొఱంత, సుంతయును లేదు స్వేచ్ఛఁ గాసంత చెడదు
ఏతనికిఁ గూర్పనీకిట్టి రీతి పొసఁగు, బిడ్డకతఁడెట్టులగునయ్య ప్రియసఖుండు. 107

వ. అని యిట్లనేక ప్రకారంబుల నప్పుడొప్పిన బాంధవ్యంబు వలని గొప్పతనమున నగు
మెప్పును నొప్పిదంపుఁ జొప్పును విప్పి చెప్పుచు నభివర్ణించుచుఁ గడపట నిట్లనియె.

క. భూమీశ్వర మీనగరున, నేమందుఱ మెన్నినాఁడు లిట్లుండనగు
న్నా మేలు కోటకనుపుము, స్వామిన్ నాంచారుదేవి సన్నాహముతోన్. 109

క. అనిపల్కు యతిశిఖామణి, ఘనవాక్యము విశ్వసించి గారాబుసుతం
బనిపూని యడిగి యాకెయుఁ, జనఁగానగునన్నఁ జేసె సన్నాహంబున్. 110

గీ. అరణమీయంగ ననువుగ ధరణిధవుఁడు, హయగజంబులు రథభట చయము లింకఁ
బరఁగు బహురత్నఘటిత సువర్ణభూష, ణంబులోనఁ గూర్చెఁ గనఁగ నాణెంబు గాను.

క. అంతఁ బ్రయాణముహూర్తము, సంతనపఱపంగఁబడిన సమయమునందా
యింతులు వేవురుఁ గొలిచెడి, కాంతం జనకుండు ప్రీతిఁ గన్గొని పల్కెన్. 112

చ. కొమరితనీవు పుట్టినది గోలె మహాముదమందుచుంటిని
ల్లమరెడి శోభనంబులకు నాకరమై విలసిల్ల నింక నీ
క్రమమునఁ గానగాదుగద కాంతునితోఁ జనెదీవు కావునం
దమకమునొందు మానసము ధన్యవు నీవయిన ట్లెఱింగినన్. 113

క. అనఁగా సుతక్షితిపతిఁ గని, జనకా సర్వేశు కరుణ సకలవిధముల
న్ననుదేర్చె మోహపాశం, బును విడిపించియు సుజ్ఞానపూర్ణత నిచ్చెన్. 114

క. అనుచున్ జననీజనకుల, కనురాగముతోడ మ్రొక్కి యా యితకాఁగాఁ
జననాథునాన వెడలిరి, ఘనయతినాథాది భక్తకాండముఁ గూడన్. 115

గీ. వారివారికిఁ దగినట్టి వాహనముల, నధిష్ఠించి పురవీధి యందుఁ గదల
నిరుకెలంకుల హారతు లిచ్చుమిషను, పౌరకాంతలు గనవచ్చి వారిఁ జూచి. 116

గీ. బొమ్మపెండ్లియాడి భూమీశు ననుమతి, దీనసర్వసౌఖ్యము నెదనని
పరమముదముతోడ భాసిల్లుచును జను, నట్టి బీబిఁ గనరె యతివలార. 117

క. తానే కావలెననుచును, మానవనాయకునిఁ గోరి మగనిఁగ బొమ్మం
బూనికఁ బెండిలియాడెనె. యీ నెలఁతకు హాయి యిందునే మగునొక్కొ: 118

గీ. ముద్దరాలుగా నముదిత సౌఖ్యమెఱుంగ, రాకబొమ్మలాటరహి మరంగి
కోరియుండునొక్కొ కొన్నాళ్లకైనను, బురుషవాంఛ గలుగఁ బరుసరయదొ. 119

క, కాదటె సఖిరో బొమ్మనఁ, గాఁదగదటె రేలనెపుడుఁ గాంతుని పైనా
మోదముఁ గూర్చెడినంటే, యీ దేవుని మహిమ మెఱిఁగియే కోరెనటే. 120

గీ. నెల్వపిళ్లయనెడి శ్రీనాథుఁడందురే, తురకబీబినెట్టు మరగెనమ్మ
నమ్మరాదుమాటనా మదికిదిచూడ, మున్నెఱుంగలేని పిన్నచెయ్వొ 121

క. కాదేయతివాయెల్లరుఁ, బాదుషనగరందు మొన్నఁబరిణయవేళ
నోమ్మదముగాఁగనిరంటే, యాదేవునిచిద్విలాస మంతయుఁ గేలా 122

క. సందేహమెబొమ్మోహారి, యిందీవరనేత్రబీబియే శ్రీసతియా
వందితుఁడౌయతిరాజున, కుందెలిసెడిఁ దెలియఁగలదె గుణహీనులకున్. 123

క. చిరకాలమువధిగానిటఁ, జెఱఁబెట్టంబడినయట్టి జేజేలెల్లం
బిరబిరనడవఁగఁ జేసెను, హరిభక్తుండీతఁడంద్రు హరిమనకితఁడే. 124

క. బొమ్మలునడచిన దెఱుఁగుట, నమ్మెదరీతనిమహత్తు నవలానటులే
యమ్మహితునేస్తమబ్బిన, కొమ్మగనమ్మటకునేమి కొఱఁతగలుగునో, 125

గీ. ఎఱుఁగకుండినగుణహీను లెందఱోయయి, భూమిఁబుట్టుచుఁజత్తురు పురుషులట్లు
జన్మసాఫల్యముంగన్న సాధులేగా, దేవహితులయికంద్రిట్టి దివ్యమహిమ. 126

క. మున్నుపురాణంబులలో, నెన్నియొకథలిట్టివెఱుఁగ నేర్పడెవినమే
యిన్నాఁడిదియును వన్నియ, నెన్నికవడుపుణ్యకథగ నేర్పడుభువిలోన్. 127

వ. అనుచు నానాప్రకారంబుల వారివారి ప్రాజ్ఞతకను గుణంబుగఁ బల్కుచుండు వారును వారింబంపుటకు మాత్రమె వెనుబడినందునఁ గొంతదవ్వరిగి సెలవంది నిలుచు వారును జూచుచుండఁగనే చూపుమేఱఁగడచి యాడనాడవిడియుచు మేల్కోటకనతిదూరంబు నన్విశాలప్రదేశంబునం బటకుటీరంబుల మరిచికొని యాడన్నిలుచు నెడ దేవియు న్దేవేశ్వరుండు! నొక్కఁడను దత్సన్నిధానంబున యతీంద్రుండును వసియించి వారికవుల నివులవిశాల కుటీరంబులందొకఁట నిఖిల భక్తాగ్రగణ్యులును మఱొక్కటం బాదుషాయంపిన ముఖ్యులున్ని వసించియుండు నట్లేర్పఱచి యట్లొక్కింతకాలంబుండు నెడ నాచార్యవర్యాజ్ఞానుకూలంబుగాఁ బ్రయత్నంబులునడవ.

క. హిందూప్రభువులటందఱు, మందానందమునగురుని మహితార్థంబుల్
పొందికగావినివలసిన, చందంబులమెలఁగిరెల్ల సన్నాహములన్. 129

గీ. పరగరాజేంద్రులాయిత్త పఱచివట్టి, సకలవైభవములుఁగూడి యొకటఁ జేర
మున్నుఢిల్లీనిగర్గోన్న వన్నెకన్న, మిన్నయిదియయ్యె నేరైన నెన్నఁగలరె. 130

వ. ఇట్లనేక మహీనాథవరేణ్యులచేతఁ బనుపంబడిన రథగజతురంగోష్ట్రభట సమూహంబులును బహుధనధాన్యరాసులును జీనిచీనాంబరంబులును వినూత్నరత్నఘటితసువర్ణభూషణంబులునుబహువిధఫలపుష్పనికరంబులును వందిమాగధనటగాయకసందోహంబులునుహృద్యంబులగు వాద్యవిశేషంబులు నింకంబొంకంబులగు నక

లంకవస్తుసంకులంబులును జేరందత్ప్రదేశంబు త్రయస్త్రింశత్కోటిదేవదేవయోని
సమావృతనాకలోకంబుభాతి విలసిల్లియుండె నట్లుండ నమ్మఱునాఁడు తిథివా
రోడులగ్నధ్రువక మిశ్రితంబై పంచకరహితంబగు సన్ముహూర్తంబు నిర్ణయింపం
బడుటయునాఁడు సాయాహ్నంబున బీబీనాంచారాంబ భక్తలోకంబును బరిజన
సమూహంబును బ్రియంబున నవలోకించి వారెల్లరు నీభవంబున నిహంబున సకల
సుఖంబులనను భవించిజన్మాంతరంబున విష్ణుసాయుజ్యంబుగను నట్లువరంబొసంగి
నాఁటిరేయినటకు రాఁగలరాజేంద్రులకు దర్శనంబీ నొల్లనియాత్మాభిమతంబుయతి
వర్యునకెఱుకపఱచి నిజాధీశుండగు జగదీశునను మతంబునఁ దానున్విగ్రహస్వరూ
పంబుఁబడయుడు నందఱకును మహాశ్చర్యకరంబయ్యెనంత. 131

క. మఱునాఁడటసంప్రోక్షణఁ, గరమానందంబుతోడఁ గావించిజగ
ద్వరుశెల్వపిళ్లనాథునిఁ, దరుణీమణిబీబిఁ గూర్చితాయతినిలిపెన్, 132

క. అంతటసంతసముగభువ, నాంతర్యామికిని బీబికప్పుడమరల
న్వింతగఁగల్యాణోత్సవ, మెంతయురమ్యముగఁ జేసిరేలికలెల్లన్. 133

గీ. నాఁటఁగోలె మేలు కోటనుబీబియు, సెల్వపిళ్లవిభుఁడుఁ జెలఁగుచుండి
సకలభువనములను సంరక్షణంబుతా, మొప్పఁజేయుచుంద్రు మెప్పుగనుచు. 134

క. ఇదియాదవాద్రినాయకు, సదమలచరితంబు దీనిఁజదివినవిన్నం
గుదిరికనైహికసౌఖ్యముఁ, బదపడిఁబరసౌఖ్యమునగు బ్రజలకునెల్లన్. 135

క. మనముననెకార్యంబును, ఘనముగవాంఛించియిద్ది కాంక్షఁజదివిన
న్మనుముందుగసద్దయ్యెడి, ననఘునగాఁబిదపఁ గోర్కెలన్నియుదీరున్. 136

క. శ్రీదామధుసూదనదా, మోదరకరిరాజరక్షము నిజనదక్షా
మోదాకరకరుణానిధి, సాదరదితిపుత్త్రిశిక్షసజ్జనపక్షా. 137

భుజంగ. సరోజాతపత్త్రాక్ష సత్వప్రచారా, సరిన్నాథగం భీరస్వర్ణాద్రిధీరా
పురారాతిమిత్ర ప్రభూరమ్యమూర్తీ, సురారీంద్రసంహారజ్యోత్స్నచ్ఛకీర్తీ

గద్య. ఇది శ్రీహేమపాలస గోత్రకామిసెట్టివంశపవిత్ర శ్రీవేంకట
దాసపుత్రపేరమ ధోరాఖ్యసుకవిమిత్ర ప్రణీతంబయిన
యాదవాద్రిశోపాఖ్యానంబునందు సర్వంబును
దృతీయాశ్వాసము
సంపూర్ణము.

2666
25.3.73